విశాఖపట్టణం
సోమవారం 12 అక్టోబర్ 2026
For a pure tomorrow..
# జయహే
epaper.jayajayahey.com సంపుటి: 9 సంచిక: 241 వెల: రూ.5/- పేజీలు: 8
Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## ఎలక్షన్... అటెన్షన్

13న ఈసీ రాజకీయ పార్టీలతో సమావేశం

14 లేదా 15న ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఛాన్స్

అభ్యర్థుల గెలుపు బాధ్యత ఇన్చార్జి మంత్రులదే - చంద్రబాబు

లీగల్ సెల్‌ను అలెర్ట్ చేసిన వైసీపీ




2

# జనాభాలో సగం.. కూటమి ఇచ్చింది బలం

స్థానిక ఎన్నికల వేళ జయహో బీసీ నినాదం

ప్రకటించిన విధంగానే బీసీలకు రిజర్వేషన్లు

వైసీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

ఎలక్షన్లలో నేతల పనితీరుకు రేటింగ్స్

సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు

పార్టీ నేతలతో వర్చువల్ సమావేశంలో దిశానిర్దేశం



(మంగళగిరి - జయజయహే)

స్థానిక సంస్థల ఎన్నికలకు కసరత్తును సీఎం చంద్రబాబు ముమ్మరం చేశారు. మంత్రులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులు, నియోజకవర్గాల అబ్జర్వర్లు, పార్టీ ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి ఆదివారం వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, చేపట్టాల్సిన ప్రచారం, కూటమి పార్టీలతో సమన్వయం, ప్రత్యర్థి పార్టీల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడం వంటి అంశాలపై దిశా నిర్దేశం చేశారు. బీసీల రిజర్వేషన్లపై కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని, వైసీపీ చేసిన అన్యాయాన్ని వివరించారు. 'జయహో బీసీ! జనాభాలో సగం-కూటమి ఇచ్చింది బలం' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేపట్టాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 40 శాతం మేర సీట్లు ఇస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎన్నికల్లో నేతల పనితీరుకు రేటింగ్స్ ఇస్తామన్నారు. కూటమి పార్టీలతో సమన్వయం చేసుకుని కలిసి ప్రచారం చేయాలని సూచించారు. డబుల్ ఇంజన్ సర్కారుతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని, స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుతో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు కావాలన్నారు. "2024 ఎన్నికల కంటే ఎక్కువ శాతం ఓట్లు పడాలి. ఇది నేతల పనితీరుకు కొలమానం. 50 రోజులు ..మిగతా 2లో



## గతంలో కంటే రోడ్లు బాగున్నాయి

పంచాయతీ శాఖ దేశంలోనే నెంబర్ వన్‌కు చేరింది

అన్ని రంగాల్లోనూ పురోగతి కనిపిస్తోంది.

రాష్ట్ర ప్రజలకు మరింత మేలు జరగాలి

మెగాస్టార్ చిరంజీవి వ్యాఖ్యలు

కపిలేశ్వరపురంలో హెల్త్ కేర్ సెంటర్ ప్రారంభోత్సవం

(రాజమహేంద్రవరం - జయజయహే)

రాష్ట్రంలో అన్నిరంగాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు మెగాస్టార్ చిరంజీవి రాష్ట్రంలోని పంచాయతీలు కూడా దేశంలోనే నంబర్‌వన్‌గా ఎదుగుతున్నాయని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో అన్ని రంగాలు బాగుపడుతున్నాయని అన్నారు. ఆదివారం తూర్పుగోదావరి జిల్లాలోని కపిలేశ్వరపురంలో పర్యటించిన చిరంజీవి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జీఎస్ఎల్ ఆస్పత్రి, సూర్య ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించిన హెల్త్ కేర్ సెంటర్‌ను మెగాస్టార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరంజీవి ప్రసంగించారు. ఏపీ ..మిగతా 2లో

# జనసైనికుల పోరాటాన్ని మరిచిపోవద్దు

చంద్రబాబు అరెస్టు సమయంలో అండగా ఉన్నారు

పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తకు తగిన గౌరవం దక్కాలి

స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యత కల్పించాలి

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు

రంపచోడవరం పల్లెబాట 2.0కు శ్రీకారం

(రంపచోడవరం - జయజయహే)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. కూటమి కోసం కష్టపడిన జనసైనికులు, వీరమహిళల త్యాగాలను గుర్తించి, స్థానిక ఎన్నికల్లో వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కూటమి నాయకులకు సూచించారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని స్పష్టం చేశారు. పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని కాకవాడ గ్రామంలో ఆదివారం ..మిగతా 2లో



## ఆపరేషన్.. సిమ్యులేషన్..!

అస్సాం యువతి హమశ్రీ మృతి కేసులో ముందడుగు

బలవంతంగా తోసి పడేసారా.. కాలు జారిపడిపోయారా..?

నాలుగు ప్రత్యే బృందాలతో దర్యాప్తు ముమ్మరం



2



## రూ. 49కే కిలో సన్నబియ్యం

రైతు బజార్లలో కౌంటర్లు

అందుబాటులోకి కేఎన్ ఎం రకం

నేడు ప్రారంభించనున్న మంత్రి నాదెండ్ల

(విజయవాడ - జయజయహే)

సామాన్య ప్రజలకు తక్కువ ధరకు నాణ్యమైన సన్నబియ్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రైతు బజార్లలో కిలో సన్నబియ్యాన్ని రూ. 49కే విక్రయించనున్నారు. ఇప్పటికే రైతు బజార్లలో అందుబాటులో ఉన్న బీపీటీ రకం బియ్యంతో పాటు, ఇకపై కేఎన్ఎం రకం సన్నబియ్యాన్ని కూడా విక్రయించనున్నారు. ఈ నిర్ణయంతో తక్కువ ధరకు నాణ్యమైన బియ్యం కొనుగోలు ..మిగతా 2లో

## కారు సీటు కింద రూ.9 కోట్ల గోల్డ్

గుట్టుగా విదేశీ బంగారం రవాణా

అర్ధరాత్రి హైవేపై డీఆర్ ఐ అధికారుల నిఘా

సినీ ఫక్కీలో ఛేజ్ చేసి పట్టివేత

ఇద్దరు నిందితులు అరెస్టు

బంగ్లాదేశ్ నుంచి హైదరాబాద్ కు రాకెట్

(విశాఖపట్నం - జయజయహే)

విశాఖలో అర్ధరాత్రి వేళ జాతీయ రహదారిపై సినీ ఫక్కీలో ఛేజ్ చేసి రూ. 8.98 కోట్ల విలువైన అక్రమ బంగారాన్ని రెవెన్యూ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు సీక్రెట్ గా రవాణా చేస్తున్న 5,832.90 గ్రాముల విదేశీ బంగారాన్ని సీజ్ చేశారు. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. కోల్‌కతా మార్గంలో విదేశీ బంగారం అక్రమ రవాణా జరుగుతోందన్న ..మిగతా 2లో



## బాబోయ్.. ఎల్ నినో..!

నిత్యవసర ధరలు భగభగ

రెండు నెలల్లో 5 నుంచి 45 శాతం పెరుగుదల

ఒక్కో కుటుంబంపై కనీసం రూ. 1500 అదనపు భారం

రూ. 2 వేలకు చేరిన బియ్యం బస్తా ధర

ఉల్లి రూ. 80, పెద్ద చిక్కుళ్లు రూ. 100.. అదే దారిలో ఇతర ఉత్పత్తుల రేట్లు

2

## విమానంలో పేలిన పవర్ బ్యాంక్

అకస్మాతుగా చెలరేగిన మంటలు

చాకచక్యంగా నిలిపివేసిన సిబ్బంది

శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఎమర్జెన్సీ ల్యాండింగ్

ఢిల్లీ - చెన్నై విమానంలో అలజడి

3



# జనాభాలో సగం.. కూటమి ఇచ్చింది బలం

మొదటి పేజీ తరువాయి...



ఎవ్వరికీ మినహాయింపు లేదు. గెలుపే ధ్యేయంగా పని చేయాలి. స్థానిక ఎన్నికల్లో నేతల పనితీరుపై రేటింగ్స్ ఇస్తాం. సరిగా పని చేయాలని అందరినీ కోరుతున్నా. స్థానిక ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు. కూటమి బలం మరింత పెరగాలంటే స్థానిక ఎన్నికలే కీలకం. ఈ ఎన్నికలతో గొడ్డలి పార్టీకి, అభివృద్ధి నిరోధకులకు, రౌడీలకు, రప్పారప్పా టీంలకు గట్టి బుద్ధి చెప్పాలి. రూ.1.50 లక్షల కోట్లు సంక్షేమం కోసం ఖర్చు చేశాం. అంతే మొత్తంలో అభివృద్ధి పనులు చేశాం. సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశాం. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని చంద్రబాబు సూచించారు. చెత్త పన్ను రద్దు చేశామని, చెత్తనూ తొలగించి చక్కటి రోడ్లు వేశామన్నారు. ఇరిగేషన్ కు పూర్వ వైభవం తెచ్చామన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టును పూర్తి చేశామని, వికేంద్రీకరణ విధానంలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. పల్లె పండుగకు రూ.11 వేల కోట్లు, జేజేఎం పనులకు రూ.30 వేల కోట్లతో శంకుస్థాపన చేశామని చెప్పారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వకూడదని, స్థానిక ఎన్నికలు జరగకూడదని గొడ్డలి పార్టీ కోర్టులకు వెళ్లిందని, ఏపీలో 50 శాతం జనాభా ఉన్న బీసీలకు గొడ్డలి పార్టీ అన్యాయం చేయాలని భావించిందన్నారు. గొడ్డలి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 34 శాతంగా ఉన్న బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి కోత పెట్టిందని విమర్శించారు.

**కూటమి బలపడాలి..**

కూటమి పార్టీలతో సమన్వయం చేసుకుంటూ కూటమి బలోపేతానికి కృషి చేయాలని చంద్రబాబు అన్నారు. వివిధ స్థాయిల్లోని సమన్వయ కమిటీలను యాక్టివ్ చేయాలని, పై స్థాయిలో ఎలాంటి సమన్వయం ఉందో.. క్షేత్ర స్థాయిలో అలాగే ఉండాలన్నార్ను. గొడ్డలి పార్టీ ఇమేజ్ పడిపోయిందని, అందుకే ఫేక్ ప్రచారం ముమ్మరం చేస్తున్నారని పేర్కొన్నారు. అక్రమంగా ఆస్తులు సంపాదించుకున్న జగన్.. తమపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ వల్ల ఎంతో మంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, వ్యాపారస్తులు జైళ్లకు వెళ్లారని అన్నారు.



# జనసైనికుల పోరాటాన్ని మరిచిపోవద్దు

మొదటి పేజీ తరువాయి...

నిర్వహించిన 'అడవితల్లి బాట 2.0' కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం పవన్ కళ్యాణ్ ప్రసంగించారు. 2014లో కూటమికి మద్దతుగా నిలిచిన జనసైనికులు పదవులను ఆశించకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేశారని గుర్తుచేశారు. చంద్రబాబు నాయుడు అరెస్టు సమయంలోనూ జనసైనికులు, వీరమహిళలు అండగా నిలిచారని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు తగిన గౌరవం దక్కాలని అన్నారు.

**రూ.2,052 కోట్లతో అడవితల్లి బాట 2.0**

గిరిజన గ్రామాలకు రహదారి సదుపాయాలు కల్పించి, విద్య, వైద్యం, ఉపాధి, రవాణా అవకాశాలను మెరుగుపరచడమే 'అడవితల్లి బాట' కార్యక్రమం లక్ష్యమని పవన్ కళ్యాణ్ తెలిపారు. అడవితల్లి బాట 2.0 కింద 1,341 గిరిజన ఆవాసాలకు 1,976 కిలోమీటర్ల మేర రహదారులు, 45 వంతెనల నిర్మాణం కోసం రూ.2,052 కోట్లతో 2,569 పనులను మంజూరు చేసినట్లు వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణంతో పాటు మొబైల్ కనెక్టివిటీ, పర్యాటకం, వైద్య సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అటవీ శాఖ నుంచి 555 రహదారి పనులు, 136 సెల్ టవర్లు, 48 ప్రాంతాల్లో ఆప్టికల్ ఫైబర్ కేబుళ్ల ఏర్పాటుకు అనుమతులు మంజూరైనట్లు వివరించారు.

**గతంలో గిరిజన ప్రాంతాలపై నిర్లక్ష్యం..!**

2019--2024 మధ్య గిరిజన ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధిని గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని పవన్ కళ్యాణ్ విమర్శించారు. ప్రజల అవసరాల కంటే ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ రంగులు వేయడానికే అధిక ప్రాధాన్యం ఇచ్చిందని ఆరోపించారు. అయితే, ప్రస్తుత ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా అన్ని గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. గ్రామాల్లో రహదారుల నాణ్యతను ప్రజలు కూడా పర్యవేక్షించాలని, లోపాలు కనిపిస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. గిరిజనుల హక్కులు, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ అభివృద్ధి ఫలాలను ప్రతి ఆవాసానికి చేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు

# కారు సీటు కింద రూ.9 కోట్ల గోల్డ్

మొదటి పేజీ తరువాయి...

స్పష్టమైన ముందస్తు సమాచారంతో డీఆర్ఐ అధికారులు జాతీయ రహదారిపై కాపు కాశారు. అనుమానాస్పదంగా వెళ్తున్న ఒక కారును గురిపెట్టి.... కొంతదూరం ఛేజ్ చేసి చివరకు అడ్డుకున్నారు. కారులో ఉన్న ఇద్దరు ప్రయాణికులను అదుపులోకి తీసుకుని తొలుత ప్రశ్నించగా వారు ఏమీ తెలియనట్లు నటించారు.

**కారు సీటు కింద సీక్రెట్ గా**

కారులో ఉన్నవారి సమాధానాలపై అనుమానం రావడంతో అధికారులు కారును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కారు ముందు భాగంలో ప్యాసింజర్ సీటు కింద కాలి ఖాళీ స్థలంలో ప్రత్యేకంగా తయారు చేసిన సీక్రెట్ బాక్సులో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. తెరిచి చూడగా అందులో మూడు ప్యాకెట్లలో ప్యాక్ చేసి ఉన్న 5,832.90 గ్రాముల స్వచ్ఛమైన (24 క్యారెట్ల, 999 ప్యూరిటీ) విదేశీ బంగారం బయటపడింది. బహిరంగ మార్కెట్లో ఈ బంగారం విలువ సుమారు రూ. 8.98 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. పట్టుబడిన నిందితులను సమగ్రంగా విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ బంగారాన్ని బంగ్లాదేశ్ సరిహద్దుల ద్వారా భారతదేశంలోకి అక్రమంగా ప్రవేశపెట్టారని, అక్కడి నుంచి కోల్‌కతా మీదుగా రోడ్డు మార్గంలో హైదరాబాద్‌లోని వ్యాపారులకు చేరవేసేందుకు తీసుకెళ్తున్నామని నిందితులు అంగీకరించారు. కస్టమ్స్ యాక్ట్ 1962 నిబంధనల ప్రకారం లభించిన విదేశీ బంగారాన్ని, రవాణాకు ఉపయోగించిన వాహనాన్ని డీఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన ఇద్దరు ప్రయాణికులను అరెస్ట్ చేసి.... న్యాయమూర్తి ముందు హాజరుపరచగా కోర్టు వారికి రిమాండ్ విధించింది. ఈ స్మగ్లింగ్ రాకెట్ వెనుక హైదరాబాద్, కోల్‌కతాల్లో ఉన్న ప్రధాన సూత్రధారులు ఎవరనే కోణంలో డీఆర్ఐ అధికారులు విచారణను మరింత వేగవంతం చేశారు.

# గతంలో కంటే రోడ్లు బాగున్నాయి

మొదటి పేజీ తరువాయి...

గురించి చిరంజీవి మాట్లాడుతూ.. "నేనొచ్చి చాలా సంవత్సరాలు అయిపోయింది ఆంధ్రప్రదేశ్‌కి. ఇక్కడ అభివృద్ధి ఎలా ఉంది? అని ఇందాక ప్రయాణంలో అడుగుతుంటే గనుక.. గతానికి ఇప్పటికి చాలా మార్పులొచ్చినాయి. ఇప్పుడు మంచి రోడ్లు వచ్చినాయి. తర్వాత ఎక్కడో 23, 25 నెంబర్లలో ఉన్నటువంటి పంచాయితీ ఇప్పుడు మనకి దేశంలోనే నెంబర్ వన్ ప్లేస్‌లో ఉంది. నెమ్మది నెమ్మదిగా అన్ని బాగుపడుతున్నాయి. ఇప్పుడు సత్యకుమార్ గారి ద్వారా ఆరోగ్య పరిస్థితులు కూడా మెరుగవుతున్నాయి. ఈ మెరుగు ఇలా అవుతూ, ఎంతో అభివృద్ధి చెందుతూ మన రాష్ట్ర ప్రజలకి మరింత మేలు జరగాలని, అందరికీ న్యాయం జరగాలని, అలాగే ఈ రాష్ట్రం అభివృద్ధి పథం వైపు ముందుకు వెళ్ళాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు.

"చాలామంది క్యాన్సర్ ముదిరిపోయాక అప్రమత్తం అవుతున్నారు. కానీ ముందుగానే ప్రాథమికంగా ఈ వ్యాధిని గుర్తిస్తే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ముందుగా లక్షణాలు గుర్తిస్తే క్యాన్సర్ నుంచి బయటపడటం సులువు. నా భార్య, చెల్లెళ్లు, అమ్మకు తరచూ క్యాన్సర్ పరీక్షలు చేయిస్తాను. మహిళలు బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మురళీమోహన్‌గారిని చూసి ఆరోగ్యం విషయంలో నేను కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాను. ప్లాస్టిక్‌తో పర్యావరణానికి చాలా హాని ఉంది. గాజు గ్లాసు నీళ్లను హైదరాబాద్ నుంచి తెచ్చుకున్నాను. అదే ప్లాస్టిక్ బాటిల్‌లో నీళ్లు తాగితే గుండెపోటు వచ్చే అవకాశం ఉంటుంది" అని చిరంజీవి చెప్పుకొచ్చారు. ఇంకా ఆయన మాట్లాడుతూ.. "ఎన్నో సంవత్సరాలుగా మీరు చూపిస్తున్న ఈ ప్రేమాభిమానాలే నన్ను ఈరోజున ఇంత యాక్టివ్‌గా ఉండి, ఇంకా ఎనర్జిటిక్‌గా సినిమాల్లో నేను కనబడుతున్నాను, మిమ్మల్ని అలరిస్తున్నాను, మిమ్మల్ని ఎంటర్‌టైన్ చేస్తున్నానంటే గనక ప్రధానమైన కారణం అదే. కాబట్టి సదా మీ అభిమానం కావాలి. అది నాకు మరింత ఉత్సాహాన్ని, మరింత ఆరోగ్యాన్ని తీసుకురావాలని ఈ సందర్భంగా నా అభిమానులకు ప్రత్యేకించి మీరు చూపిస్తున్న ప్రేమకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అభిమానులను ఉద్దేశించి మాట్లాడారు.

ముందుగా ఈ కార్యక్రమానికి వస్తోన్న చిరంజీవికి మెగా అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఆయనను చూసేందుకు అభిమానులు బారులు తీరారు. అభిమానులకు అభివాదం చేసుకుంటూనే చిరంజీవి హెల్త్‌కేర్ సెంటర్‌కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ ఛైర్మన్ గన్ని భాస్కరరావు, సూర్య ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు జీవీబీ చౌదరి, పలువురు మంత్రులు, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇక ఇదే సమయంలో.. ప్రస్తుతం ఏపీ బాగా అభివృద్ధి చెందుతుందని చిరంజీవి అన్న మాటలపై సోషల్ మీడియాలో ఓ వర్గం ఫైర్ అవుతోంది.

# ఆపరేషన్.. సిమ్యులేషన్..!

## అస్సాం యువతి హమశ్రీ మృతి కేసులో ముందడుగు

## బలవంతంగా తోసి పడేసారా.. కాలు జరిపడిపోయారా..?

## నాలుగు ప్రత్యే బృందాలతో దర్యాప్తు ముమ్మరం

**(శ్రీకాకుళం - జయజయహే)**

అస్సాం యువతి హిమశ్రీ బోరో మృతి కేసులో కీలక ముందడుగు పడింది. కదులుతున్న రైలు నుంచి ఆమె పడిన తీరుపై సిమ్యులేషన్ ఆపరేషన్‌ను పోలీసులు ఆదివారం ప్రయోగించారు. శ్రీకాకుళం జిల్లాలోని పలాస రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జీఆర్పీ, జిల్లా పోలీసులు సంయుక్తంగా ఈ సిమ్యులేషన్ ప్రయోగం నిర్వహించారు. మృతురాలి శరీర బరువుతో సమానమైన రెండు మానవ నమూనాలు , రంగు పూసిన రాళ్లను ఉపయోగించి ఈ ప్రయోగాన్ని చేపట్టారు. నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రైలు నుంచి బలవంతంగా తోసివేయడం, కుదుపులు, ప్రమాదవశాత్తు జారిపడటం తదితర వివిధ కోణాల్లో పరిశీలించారు. ఫోరెన్సిక్ నిపుణులు, రైల్వే ఇంజినీర్లు, వైద్యులతోపాటు దర్యాప్తు అధికారుల సమక్షంలో వీటిని నిర్వహించారు. ఈ ప్రయోగంలో లభించిన ఫలితాలను ఇతర ఫోరెన్సిక్ నివేదికలతో విశ్లేషించి ఈ ఘటనపై పోలీసులు తుది నిర్ధారణకు రానున్నారు. శ్రీకాకుళం ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, అస్సాం ఐజీ శివ ప్రసాద్, రైల్వే ఐజీ, డీఎస్పీ, ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో ఈ సిమ్యులేషన్ ఆపరేషన్‌ను విజయవంతంగా ప్రయోగించారు. అస్సాంలోని కామరూప్ జిల్లాకు చెందిన హిమశ్రీ బోరాతో కూడిన బృందం.. ఇటీవల ఓ ప్రదర్శనలో పాల్గొనేందుకు విశాఖపట్నం వచ్చింది. అక్టోబర్ 7వ తేదీ అర్ధరాత్రి విశాఖ నుంచి వివేక్ ఎక్స్‌ప్రెస్ రైలులో అస్సాంకు బయలుదేరింది. ఆ రోజు ఉదయం పొందూరు మండలం పెనుబర్తి వద్ద రైలు పట్టాల పక్కన యువతి మృతదేహం ఉందంటూ రైల్వే పోలీసులకు సమాచారం అందింది. దీంతో వారు దర్యాప్తు చేపట్టారు. ఇది హిమశ్రీ బోరా మృతదేహంగా గుర్తించారు. ఆమె మృతిపై అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ... ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడారు. ఈ కేసు దర్యాప్తు కోసం అస్సాం నార్త్ జోన్ ఐజీ జీవీ శివప్రసాద్ శ్రీకాకుళం చేరుకున్నారు. హిమశ్రీ మృతి కేసు ఛేదించేందుకు దర్యాప్తును వేగవంతం చేశారు.



## రూ. 49కే కిలో

# సన్నబియ్యం

మొదటి పేజీ తరువాయి...

చేయాలనుకునే వినియోగదారులకు ప్రయోజనం కలగనుంది. బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరల నేపథ్యంలో రైతు బజార్ల ద్వారా సరసమైన ధరలకు బియ్యం అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. విజయవాడలోని భవానీపురం రైతు బజార్‌లో ఆదివారం ఉదయం 10.30 గంటలకు కేఎన్ఎం రకం సన్నబియ్యం విక్రయాల కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి, కిలో రూ.49 చొప్పున బియ్యాన్ని విక్రయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బీపీటీతో పాటు కేఎన్ఎం రకం బియ్యం అందుబాటులోకి రావడంతో వినియోగదారులకు మరిన్ని ఎంపికలు లభించనున్నాయి. ప్రజలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని అందుబాటు ధరల్లో అందించడమే లక్ష్యంగా పౌరసరఫరాల శాఖ ఈ చర్యలు చేపడుతోంది.

# ఎలక్షన్... అటెన్షన్

## 13న ఈసీ రాజకీయ పార్టీలతో సమావేశం

## 14 లేదా 15న ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఛాన్స్

## అభ్యర్థుల గెలుపు బాధ్యత ఇన్చార్జి మంత్రులదే - చంద్రబాబు

## లీగల్ సెల్ ను అలెర్ట్ చేసిన వైసీపీ

**(అమరావతి - జయజయహే)**

స్థానిక ఎన్నికలకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. రిజర్వేషన్లపైనా స్పష్టత ఇవ్వడంతో.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించేందుకు అన్ని అడ్డంకులు తొలగిపోయినట్టు అయింది. దీంతో.. ఫుల్ యాక్షన్‌లోకి దిగింది ఎన్నికల సంఘం. ఈనెల 13న రాజకీయ పార్టీలతో ఎస్ఈసీ సమావేశం కాబోతోంది. ఆ తర్వాత, ఏ క్షణమైనా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. ఈ నెల 14 లేదా 15న ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. మూడు దశల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించి.. నవంబర్ 30లోపు ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలనే ఈసీ ఉన్నట్టుగా పొలిటికల్ సర్కిల్‌లో టాక్ వినిపిస్తోంది. ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే అధికారపక్షం ప్రకటించింది. ఇప్పుడు అంతా ఎన్నికల సంఘం చేతుల్లోనే ఉందని అంటోంది అధికారపక్షం.. దీనికోసం కసరత్తులు కూడా ప్రారంభించింది.

**కూటమి అభ్యర్థుల గెలుపు బాధ్యత ఇన్‌ఛార్జ్ మంత్రులదే**

మరోవైపు.. మంత్రులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలిచ్చారు. స్థానిక ఎన్నికల్లో మంత్రులంతా బాధ్యత తీసుకోవాలన్నారు. కూటమి అభ్యర్థుల గెలుపు బాధ్యత ఇన్‌ఛార్జ్ మంత్రులదేనని స్పష్టం చేశారు. మూడు పార్టీల మధ్య సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు. ఏ ఒక్క స్థానం ఓడిపోవడానికి వీలులేదు.. 100 శాతం స్థానాలు గెలుచుకొని తీరాల్సిందేనన్నారు. నవంబర్ 15 నాటికి ఎన్నికల పనులు పూర్తి చేసుకుని రెగ్యులర్ విధుల్లోకి రావాలన్నారు సీఎం చంద్రబాబు.

**లీగల్ టీమ్‌ను అప్రమత్తం చేసిన వైసీపీ**

ఇక.. వైసీపీ కూడా ఎన్నికల్లో అన్ని అస్త్రాలను ప్రయోగించేందుకు సిద్ధమవుతోంది. పార్టీలోని అన్ని విభాగాలను వైసీపీ అప్రమత్తం చేస్తోంది. నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి ఫలితాల ప్రకటన వరకు.. ఎవరెవరి బాధ్యత ఏంటనేది స్పష్టంగా దిశానిర్దేశం చేస్తోంది. ముఖ్యంగా.. లీగల్ టీమ్‌ను అప్రమత్తం చేసింది. పార్టీ అభ్యర్థులు, మద్దతుదారులకు అండగా నిలవాలనీ.. అవసరమైతే టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసుకోవాలని భావిస్తోంది. వందశాతం గెలుపే లక్ష్యంగా కూటమి లక్ష్యంగా పనిచేస్తూంటే.. ఒక్క సీటు కూడా ఏకగ్రీవం కానివ్వబోమంటోంది వైసీపీ. మరి.. లోకల్ సమరంలో ఏం జరుగుతుందో చూడాలి.

# బాబోయ్.. ఎల్ నినో..!

**(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)**

దేశంలో ఎల్‌నివో ప్రభావంతో కూరగాయలతో పాటు నిత్యావసర సరుకుల ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఉల్లిపాయల నుంచి వంట నూనె వరకు వంటిల్లో ఉపయోగించే ప్రతీ వస్తువు ధర పెరుగుతోంది. దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రజల నెలవారీ ఇంటి ఖర్చు పెరుగుతోంది. దీనికి తోడు అంతర్జాతీయంగా నెలకొన్న ఘర్షణ వాతావరణంతో సరుకు రవాణాలో అంతరాయం, దేశంలో పెట్రోల్, డీజిల్, ధరలు పెరగడంతో నిత్యావసర సరుకులపై ప్రభావం పడుతోంది. గత రెండు నెలల్లో దేశంలో నిత్యావసర సరుకుల ధరలు 5 నుంచి 45 శాతం వరకు పెరిగాయి. దీని వల్ల ఒక్కొ కుటుంబంపై రూ.1500 వరకు అదనపు భారం పడుతోంది. పెరిగిన ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి.

**పెరిగిన బియ్యం ధరలు**

దేశంలో ఎల్‌నివో ప్రభావం వల్ల పంట సాగు నిలిచిపోవడంతో బియ్యం ధరలు పెరిగాయి. 25 కిలోల బస్తా గతంలో రూ.1200కే లభించగా.. ఇప్పుడు రూ.2 వేల వరకు చేరుకున్నాయి. ఇక ఉల్లిపాయల ధరలు కూడా సెంచరీకి చేరువలో ఉన్నాయి. మొన్నటివరకు కిలో ఉల్లిపాయలు రూ.40కే లభించగా.. ఇప్పుడు రూ.80కి చేరుకున్నాయి. ఇక పంచదార ధరలు ఇటీవల పెరగ్గా.. ఇప్పుడు కాస్త అదుపులోకి వచ్చాయి. అలాగే అన్ని కూరగాయల ధరలు పెరుగుతున్నాయి. పెద్ద చిక్కుళ్లు కిలో రూ.100కి చేరగా.. పచ్చిమిర్చి రూ.50కి చేరుకుంది. ఇక దోసకాయ, పొట్లకాయల ధరలు కూడా పెరిగాయి. అటు మినపప్పు, శనగపప్పు, కందిపప్పు, పెసరపప్పు ధరలు కూడా పెరిగాయి. ఎల్‌నివో ప్రభావంతో వర్షాలు లేకపోవడం, గ్రౌండ్ వాటర్ కూడా తగ్గిపోవడంతో రైతుల పంట సాగు చేపట్టడం లేదు. కొన్ని రాష్ట్రాల్లో క్రాప్ హాలీడే ప్రకటించారు. కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నాయి. కేవలం నదిపరివాహక ప్రాంతాల్లో మాత్రమే నీటి సౌకర్యం ఉండటం వల్ల పంటలు పడుతున్నాయి. రానున్న రోజుల్లో నిత్యావసర వస్తువుల ధరలు మరింత పెరిగే ఛాన్స్ ఉందని తెలుస్తోంది.

**కూరగాయల ధరలు ఇవే..**

పెద్దచిక్కుళ్లు కిలో రూ.100 పలుకుతుండగా.. వంకాయ రూ.49, పచ్చిమిర్చి రూ.55, దోసకాయ రూ.36, క్యాప్సికం రూ.65, టమాటా రూ.33, బీరకాయ రూ.45, దొండకాయ రూ.30, బెండకాయ రూ.22, గోరుచిక్కుడు రూ.35, పొట్లకాయ రూ.23, క్యాబేజీ రూ.29గా ఉన్నాయి.

# కొయ్యూరు మండలం డౌనూరు సెగ్మెంట్లో కార్యకర్తల సమావేశం

**కొయ్యూరు (జయ జయహే న్యూస్) అక్టోబర్ 12,**

కొయ్యూరు మండలం డౌనూరు సెగ్మెంట్లో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసారు. మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కూటమిలో టీడీపీ, జనసేన, బీజేపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ అభ్యర్థులు ఎవరు పోటీ చేసినా అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు.పోటీ చేసే ఆశావహులు ఎవరైనా ఉంటే కొయ్యూరు మండల హెడ్ క్వార్టర్లో పాడేరు నియోజకవర్గ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి గిడ్డి ఈశ్వరి అలాగే బీజేపీ, జనసేన నాయకులతో కలిసి మీటింగ్ ఏర్పాటు చేస్తారని, ఆ మీటింగ్లో అప్లై చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంఛార్జ్ బోనంగి సత్యవతి, చింతపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గర్రెంగి రాజేశ్వరి, తోకల దేవి, మాజీ సర్పంచ్ పాడి దారబాబు, డౌనూరు యూనిట్ ఇంఛార్జ్ గరెంగి శ్రీను, రావణాపల్లి యూనిట్ ఇంఛార్జ్ లోత సింహాచలం, అంతాడ యూనిట్ ఇంఛార్జ్ సుంకరి బాలకృష్ణ, అల్లు బాలరాజు, రిటైర్డ్ ఉద్యోగి గొర్రె రమణ బాబు, మహిళా కార్యదర్శి కాకర కుమారి, రోభసింగి చిన్న, కూడా సతీష్, బూత్ ఇంఛార్జ్ లు శిరీష, రాజు, వారా కొండలరావు, టి. రమణ బాబు, డౌనూరు సురేష్, లక్ష్మణరావు, శ్రీను, నాగమణి, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.







# నన్హిహికలి ప్రాజెక్టుతో విద్యార్థినులకు కొత్త లోకం

**వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన గాజులరేగ విద్యార్థినులు**

**గాజులరేగ, అక్టోబర్ 11, జయ జయహే**

విద్యార్థినుల్లో విద్యా, సామాజిక, క్రీడా నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి సమగ్ర అభివృద్ధికి తోడ్పడే లక్ష్యంతో నన్హిహికలి ప్రాజెక్టు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గాజులరేగకు చెందిన విద్యార్థినులు పాలురి లక్ష్మి, కర్రోతు పావని ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వ్యవసాయ పరిశోధన కేంద్రాన్ని సందర్శించారు. ఈ పర్యటన ద్వారా విద్యార్థినులకు వ్యవసాయ పరిశోధనలు, సాగులో అనుసరిస్తున్న నూతన విధానాలు, శాస్త్రీయ అంశాలపై ప్రత్యక్ష అవగాహన పొందే అవకాశం కల్పించారు. కొత్త విషయాలను తెలుఈ కిట్లలో క్రీడా పాదరక్షలు, టీ-షర్టులు, సాక్సులు, పెన్నులు, క్రీడా డైరీలు, శానిటరీ ప్యాడ్లు తదితర వస్తువులు ఉన్నాయి. క్రీడల్లో పాల్గొనేందుకు విద్యార్థినులను ప్రోత్సహిస్తూ, వారి ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. విజయనగరం జిల్లాలోని 14 మండలాల పరిధిలో 73 పాఠశాలలకు చెందిన సుమారు 10,581 మంది విద్యార్థినులకు ఈ కార్యక్రమాల ద్వారా ప్రయోజనం చేకూర్చేలా చర్యలు చేపడుతున్నారు. ఫుట్‌బాల్ క్రీడలో శిక్షణతో పాటు క్రీడా సామగ్రి వినియోగంపై అవగాహన కల్పిస్తున్నారు. అలాగే డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, లింగ సమానత్వం వంటి అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. విద్యతో పాటు క్రీడలు, ఆరోగ్యం, సామాజిక స్పృహ, ఆర్థిక అవగాహన, సాంకేతిక పరిజ్ఞానం వంటి అంశాల్లో విద్యార్థినులను తీర్చిదిద్దడమే నన్హిహికలి ప్రాజెక్టు ప్రధాన లక్ష్యంగా కొనసాగుతోంది. ఎక్స్‌పోజర్ విజిట్స్ ద్వారా వివిధ రంగాలపై ప్రత్యక్ష పరిజ్ఞానాన్ని అందిస్తూ, విద్యార్థినుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రాజెక్టు కృషి చేస్తోంది.





# శ్రీ కోటసత్తెమ్మ అమ్మవారి దేవీ నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానంలో దేవీ నవరాత్రి మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వైదిక స్మార్త ఆగమ ఆచారాల ప్రకారం మొదటి రోజు కలశ స్థాపన పూజ నిర్వహించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు.ఈ పది రోజుల పాటు శ్రీ కోటసత్తెమ్మ అమ్మవారు ప్రత్యేక స్వర్ణాభరణాలు, వివిధ రకాల పుష్పాలంకరణలతో భక్తులకు దర్శనమివ్వనున్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని దేవస్థానం అధికారులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమానికి సంబంధించి దేవస్థానం సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి వి. హరి సూర్య ప్రకాష్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ దేవులపల్లి రవి శంకర్ భక్తులకు ఆహ్వానం పలికారు.



# వాసు ఇంట మంత్రి సందడి

**మంత్రి సత్యకుమార్‌కు ఎమ్మెల్యే వాసు తేనీటి విందు**

**రాజమహేంద్రవరం : జయ జయహే : అక్టోబర్ 11**

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) నివాసాన్ని సందర్శించారు. కోరుకొండ రోడ్డులోని రామకృష్ణ మఠంలో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యేందుకు నగరానికి వచ్చిన మంత్రి, తిలక్ రోడ్డులోని ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మంత్రికి తేనీటి విందు ఏర్పాటు చేశారు.మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు పలు అంశాలపై చర్చించారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, నగర తొలి మహిళా మేయర్ ఆదిరెడ్డి వీరరాఘవమ్మ, కూటమి నాయకులతో మంత్రి మాట్లాడారు. మంత్రి ఎమ్మెల్యే నివాసానికి వచ్చిన విషయం తెలుసుకున్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను కలిసి తమ సమస్యలు, ఇతర అంశాలను వివరించారు. ఈ మేరకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# విమానంలో పేలిన పవర్ బ్యాంక్

**అకస్మాతుగా చెలరేగిన మంటలు**

**చాకచాక్యంగా నిలిపివేసిన సిబ్బంది**

**శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఎమర్జెన్సీ ల్యాండింగ్**

**ఢిల్లీ - చెన్నై విమానంలో అలజడి**

**(హైదరాబాద్ - జయజయహే)**

ఢిల్లీ-చెన్నై వెళ్లే ఇండిగో విమానంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన సిబ్బంది సమయానికి మంటలను అదుపులోకి తేవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ మేరకు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేశారు. వివరాల్లోకి వెళితే.. ఢిల్లీ నుంచి చెన్నై ప్రయాణించే ఇండిగో విమానం అక్టోబర్ 11 ఆదివారం మధ్యాహ్నం 1.10 నిమిషాలకు బయలుదేరాల్సి ఉండగా.. 20 నిమిషాల ఆలస్యంతో 1.30 నిమిషాలకు ఢిల్లీ నుంచి బయలుదేరింది. సాయంత్రం 4 గంటల సమయంలో చెన్నై చేరుకోవాల్సిన ఈ విమానంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. ఓ ప్రయాణికుడి పవర్ బ్యాంక్ నుంచి మంటలు రావడం గమనించిన సిబ్బంది.. అప్రమత్తమై చాకచక్యంగా మంటలను ఆపివేశారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం హైదరాబాద్‌లోని ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసర ల్యాండింగ్ చేశారు. అనంతరం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన అధికారులు వేరే విమానంలో ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చారు.

# మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండ





**నిత్యావసరాలు పంపిణీ చేసిన గంటా**

**భీమిలి, అక్టోబర్ 11: జయ జయహే**

మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. గత నెలలో తుపాను వల్ల నియోజకవర్గం పరిధిలోని భీమిలి, ఆనందపురం, పద్మనాభం, సర్కిల్ 3 లలో నష్టపోయిన 3,530 మంది మత్స్యకారులకు 4 వార్డు పరిధిలోని కె.నగరపాలెంలో ఆదివారం నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు వేట నిషేధ కాలంలో అర్హులైన 1.30 లక్షల మంది ఖాతాలకు నేరుగా రూ. 20 వేల చొప్పున మొత్తం రూ. 262 కోట్ల మత్స్యకార భరోసా జమ చేస్తున్నామని తెలిపారు. మెకనైజ్డ్ బోట్ ఆపరేటర్లకు నెలకు 3 వేల లీటర్లు.. మోటారైజ్డ్ బోట్ ఆపరేటర్లకు 300 లీటర్ల చొప్పున డీజిల్ పై రూ.9 సబ్సిడీ అందజేస్తున్నామని తెలిపారు. ప్రమాదకరమైన మత్స్యకార వృత్తిలో వేటకు వెళ్లిన వారు ఒక్కోసారి ప్రాణాలు కోల్పోతారన్నారు. గత నెలలో తుపాను వల్ల సముద్రంలో వేటకు వెళ్లలేని ఒక్కో కుటుంబానికి 50 కేజీల బియ్యం ఒక్కో కేజీ కందిపప్పు, పామాయిల్, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, పంచదార అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇళ్ల పట్టాల సహా మత్స్యకార గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మత్స్యకారులకు అందిస్తున్న అన్ని పథకాలు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయ్ కుమార్, డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, పాసి నరసింగరావు, గరికిన ఎల్లాజీ, గాడు చిన్ని కుమారి లక్ష్మి, గంటా నూకరాజు, డి.ఎ.ఎన్.రాజు, గొలగాని నరేంద్ర, వై. అనీల్ ప్రసాద్, పాసి త్రినాథ్, నాగోతి సత్యనారాయణ, కానూరు అచ్యుతరావు, చెట్టుపల్లి సన్యాసిరావు, గరే గుర్నాథ్, లొడగల అప్పారావు, నాగోతి శివాజీ, మంగాదేవి తదితరులు పాల్గొన్నారు





# నిడదవోలు ఆర్ అండ్ ఏసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెక్నీషియన్లకు శిక్షణ కార్యక్రమం

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

ఆర్ అండ్ ఏసీ టెక్నీషియన్ల నైపుణ్యాలను పెంపొందించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో నిడదవోలు ఆర్ అండ్ ఏసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాజమండ్రికి చెందిన షైన్ టెక్నాలజీ అధినేత గౌరవనీయులు శ్రీ నాగరాజు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏసీ, రిఫ్రిజిరేషన్ రంగాల్లో పనిచేస్తున్న టెక్నీషియన్లకు సాంకేతిక అంశాలపై అవగాహన కల్పిస్తూ, వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు అవసరమైన సూచనలు అందించారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా టెక్నీషియన్లు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని,వినియోగదారులకు మెరుగైన సేవలు అందించే దిశగా ముందుకు సాగాలని ఈ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ సందర్భంగా నిడదవోలు ఆర్ అండ్ ఏసీ అసోసియేషన్ అధ్యక్షుడు చోటు, ఉపాధ్యక్షుడు మస్తాన్, కార్యదర్శి బషీర్, జాయింట్ సెక్రటరీ నరేష్, కోశాధికారి సలీమ్, జాయింట్ కోశాధికారి నూరు, కోర్ కమిటీ సభ్యులు, పలువురు టెక్నీషియన్లు పాల్గొన్నారు.టెక్నీషియన్లకు ఉపయోగపడే విధంగా శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన షైన్ టెక్నాలజీ అధినేత నాగరాజుకు అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ టెక్నీషియన్ల అభివృద్ధికి ఉపయోగపడే మరిన్ని శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని అసోసియేషన్ ప్రతినిధులు ఆకాంక్షించారు

# శరన్నవరాత్రుల వేళ కొయ్యూరులో ఆధ్యాత్మిక శోభ





**భక్తిశ్రద్ధలతో గరగల ఊరేగింపు ప్రారంభం**

**కొయ్యూరు, (జయ జయహే న్యూస్) అక్టోబర్ 12,**

సృష్టిలోని సర్వశక్తికి, ధైర్యానికి, ధర్మ విజయానికి ప్రతీక అయిన జగన్మాత శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రుల ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని, అల్లూరి జిల్లా కొయ్యూరు గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.అమ్మవారిపై అపారమైన భక్తివిశ్వాసాలతో భవానీలు, భక్తులు సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దుర్గామాత ఆలయ కమిటీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ ఇంటి నుంచి గ్రామ సంప్రదాయం ప్రకారం గరగల ఊరేగింపును ప్రారంభించారు. భక్తుల జయజయధ్వానాలు, ఆధ్యాత్మిక వాతావరణం నడుమ గరగలతో ఆలయం వరకు ఊరేగింపుగా సాగుతూ అమ్మవారికి భక్తిపూర్వకంగా మొక్కులు సమర్పించారు.గ్రామంలోని ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని, జగన్మాత శ్రీ దుర్గాదేవి కరుణాకటాక్షాలు గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.తరతరాలుగా కొనసాగుతున్న గ్రామ సంప్రదాయాలను కాపాడుతూ, భక్తి భావాన్ని చాటిచెప్పే ఈ వేడుకలు గ్రామంలో ఆధ్యాత్మిక ఐక్యతను, భక్తిపారవశ్యాన్ని ప్రతిబింబించాయి. జగన్మాత శ్రీ దుర్గాదేవి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు కలగాలని భక్తులు ప్రార్థించారు.



## ఘనంగా శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

### లవ్లీ బాయ్స్ ఆధ్వర్యంలో దుర్గాదేవి విగ్రహం ఏర్పాటు

**దేవరాపల్లి, అక్టోబర్ 11, జయ జయహే**



మండల కేంద్రంలోని లవ్లీబాయ్స్ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి మహోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఆదివారం దేవరాపల్లి పురవీధుల్లో దుర్గాదేవి విగ్రహాన్ని అంగరంగ వైభవంగా ఊరేగించి, నాయుడు వీధిలో దేవితల్లి భారీ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కర రావు, కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాలేటి నాగరాజు, కొల్లి ఈశ్వరరావు, కొల్లి సురేష్, ఈగల అప్పారావు, తోట అచ్చిబాబు, లవ్లీబోయ్స్ యూత్, అధిక సంఖ్యలో భవాని భక్తులు పాల్గొన్నారు.

**ఏ.కొత్తపల్లిలో భక్తిశ్రద్ధలతో భవానీ మాత పూజలు**

మండలంలోని ఏ. కొత్తపల్లి గ్రామంలో ఆదివారం దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను

పురస్కరించుకొని అమ్మవారి ప్రతిమను ప్రతిష్ఠించారు.

చెంచియ్య యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన భవానీమాత వద్ద గ్రామంలోని భక్తులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. డప్పుల మోత, మేళతాళాల నడుమ అమ్మవారిని మండపానికి ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అర్చకుడు ఆదిత్య శర్మ వేదమంత్రోత్సవాల మధ్య అభిషేకాలు జరిగాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామీణ ప్రాంతాలలో అధిక సంఖ్యలో భవాని భక్తులు మాలలు దరిచి దుర్గాదేవి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవ వేళ

# శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు

### పెద్ద శేష వాహనంలో దేవేరులతో మలయప్ప స్వామి

**కలియుగ వైకుంఠ దేవుడైన సాక్షాత్తు శ్రీనివాసుడు కి విశేష సేవలలో అత్యంత పవిత్రమైన నవరాత్రి బ్రహ్మోత్సవాల ఘట్టం అతి విశేషమైనది. వివిధ రకాలైన అలంకారములలో మల్యప్ప స్వామి మాడవీధులలో దేవేరులతో కలిసి ఊరేగి ఉత్సవముగా పాల్గొనే కాలం ఇది. హారతులతో అలంకరణలతో పుష్ప గజమాలతో స్వామి తన నిండా రూపంతో మనందరికీ దర్శన భాగ్యాన్ని కల్పిస్తారు. మలయప్ప స్వామి పెద్దశేష వాహనంలో గరుడ వాహనంలో మరియు కానీ దర్శనం చేసుకుంటే పాపాలన్నీ పటాపించలేకపోతాయని ప్రతీక. తిరుమల గిరిలో అత్యంత పవిత్రమైన పుణ్య కోనేరిలో స్వామిష్ట్రతీ వారికి చక్రస్నానం వేళ దర్శనం చేసుకున్న శుభ పలితాలు మనకి కలుతీగుతాయి.**



భారతదేశంలో దసరా బబ0నపండుగను శరన్నవరాత్రులు అని, తిరుమలలో అదే సమయంలో జరిగే ఉత్సవాలను నవరాత్రి బ్రహ్మోత్సవాలు అని అంటారు. ఆశ్వయుజ మాసంలో వచ్చే ఈ తొమ్మిది రోజుల పండుగకు చాలా విశిష్టత ఉంది.

**శరన్నవరాత్రుల అర్థం:**

శరదృతువులో వచ్చే రాత్రులు కాబట్టి శరన్నవరాత్రులు అంటారు. ఈ తొమ్మిది రోజులు అమ్మవారిని తొమ్మిది రూపాల్లో పూజిస్తారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగ జరుపుకుంటారు.

**తిరుమలలో నవరాత్రి బ్రహ్మోత్సవాలు:**

వెంకటాచలంలో మలయప్ప స్వామి శ్రీదేవి భూదేవి సమేతుడై అత్యంత విశేషమైన అలంకారములో మనకు మాడవీధులలో రథం పైన దర్శనమిచ్చే అతి పవిత్రమైన రోజులే బ్రహ్మోత్సవాలు.

అక్టోబర్ నెలలో వచ్చే ఈ బ్రహ్మోత్సవాలు 9 రోజుల పాటు అత్యంత వైభవంగా జరుగుతాయి.

**ప్రతి రోజు వాహన సేవల విశిష్టత:**

1వ రోజు – పెద్ద శేష వాహనం: స్వామి జ్ఞాన ప్రదాత అని సూచిస్తుంది.

2వ రోజు – చిన్న శేష, హంస వాహనాలు: హంస జ్ఞానానికి, స్వచ్ఛతకు ప్రతీక.

3వ రోజు – సింహ వాహనం, ముత్యపు పందిరి వాహనం: సింహం ధైర్యానికి, ముత్యం చల్లదనానికి ప్రతీక

4వ రోజు – కల్పవృక్ష, సర్వభూపాల వాహనాలు: కోరిన కోరికలు తీరుస్తాయని నమ్మకం.

5వ రోజు – మోహినీ అవతారం, గరుడ వాహనం: ఈ రోజు అత్యంత ముఖ్యమైనది. స్వామి మోహినీ రూపంలో, గరుడునిపై దర్శనం ఇస్తారు. లక్షల మంది భక్తులు వస్తారు.

6వ రోజు – హనుమంత, గజ వాహనాలు: భక్తికి, ఐశ్వర్యానికి ప్రతీకలు.

7వ రోజు – సూర్యప్రభ, చంద్రప్రభ వాహనాలు: సూర్యుడు ఆరోగ్యాన్ని, చంద్రుడు మనశ్శాంతిని ఇస్తారు.

8వ రోజు – రథోత్సవం: స్వామి పెద్ద రథంపై ఊరేగుతారు. ఈ రథాన్ని లాగితే మోక్షం వస్తుందని భక్తుల నమ్మకం.

9వ రోజు – అశ్వ వాహనం, చక్రస్నానం: చివరి రోజు స్వామి వారి చక్రానికి పుష్కరిణిలో స్నానం చేయిస్తారు. దీనితో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.



**విజయదశమి ప్రాముఖ్యత:**

తొమ్మిది రోజులు దుర్గమ్మను పూజించి, 10వ రోజు విజయదశమిగా జరుపుకుంటారు. ఈ రోజునే శమీ పూజ, ఆయుధ పూజ చేస్తారు. కొత్త పనులు ప్రారంభించడానికి ఇది అత్యంత మంచి రోజు.

**ముగింపు:**

శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు కేవలం పండుగ మాత్రమే కాదు, మన సంస్కృతి, భక్తి, ఐక్యతకు ప్రతీక. ఈ తొమ్మిది రోజులు మనలోని చెడు గుణాలను వదిలి, మంచి గుణాలను పెంపొందించుకోవాలని ఈ పండుగ సందేశం ఇస్తుంది.

# న్యాయమే ఆమె ఆయుధం!

### 2026 నోబెల్ శాంతి పురస్కార విజేత నవీ పిళ్లై స్ఫూర్తిదాయక ప్రస్థానం

(స.హెచ్. ప్రతాప్)



**అన్యాయాన్ని ఎదిరించడానికి అధికార బలం అవసరం లేదు. ధైర్యం, నిజాయతీ, అచంచలమైన సంకల్పం ఉంటే చాలు. ఒకప్పుడు వర్ణవివక్ష కారణంగా అవమానాలు ఎదుర్కొన్న ఓ సాధారణ యువతి, ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణలో అసాధారణ శక్తిగా ఎదిగింది. అణగారిన వర్గాలకు అండగా నిలిచి, అంతర్జాతీయ న్యాయవ్యవస్థలో చెరగని ముద్ర వేసింది. ఆమే భారత సంతతికి చెందిన దక్షిణాఫ్రికా న్యాయవేత్త నవనీతం నవీ పిళ్లై. 85 ఏళ్ల వయసులో ఆమెకు ప్రకటించిన 2026 నోబెల్ శాంతి పురస్కారం ఒక వ్యక్తి సాధించిన విజయానికి మాత్రమే కాదు, మానవ గౌరవం కోసం సాగించిన సుదీర్ఘ పోరాటానికి లభించిన ప్రపంచ గౌరవం!**

1941 సెప్టెంబరు 23న దక్షిణాఫ్రికాలోని డర్బన్‌లో భారతీయ తమిళ సంతతి కుటుంబంలో నవీ పిళ్లై జన్మించారు. అప్పట్లో అక్కడ వర్ణవివక్ష చట్టాలు అమల్లో ఉండేవి. చర్మవర్ణాన్ని బట్టి మనుషుల హక్కులను నిర్ణయించే అమానవీయ వ్యవస్థను ఆమె చిన్నతనం నుంచే గమనించారు. వివక్షను చూసి మౌనంగా ఉండకుండా దానిని ఎదిరించేందుకు న్యాయశాస్త్రాన్ని ఆయుధంగా ఎంచుకున్నారు. ఉన్నత విద్యాభ్యాసం అనంతరం 1967లో నాటల్ ప్రాంతంలో సొంత న్యాయవాద కార్యాలయాన్ని ప్రారంభించిన తొలి శ్వేతజాతీయేతర మహిళగా చరిత్ర సృష్టించారు.

వర్ణవివక్ష వ్యతిరేక ఉద్యమకారుల తరఫున న్యాయపోరాటాలు సాగించారు. రాజకీయ ఖైదీలకు న్యాయసహాయం అందించేందుకు కృషి చేశారు. 1973లో రాజకీయ ఖైదీలు న్యాయవాదులను సంప్రదించే హక్కును సాధించడంలో కీలక విజయం సాధించారు. ప్రతిఘటనలు ఎదురైనా వెనుదిరగలేదు. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఉన్నత న్యాయవిద్యను అభ్యసించి, 1988లో డాక్టరేట్ పొందారు. ప్రతికూల పరిస్థితులు ప్రతిభకు అడ్డుకావని నిరూపించారు.

1995లో దక్షిణాఫ్రికా హైకోర్టులో న్యాయమూర్తిగా నియమితులైన ఆమె, అనంతరం రువాండా అంతర్జాతీయ నేర న్యాయస్థానంలో బాధ్యతలు చేపట్టారు. 1999 నుంచి 2003 వరకు ఆ న్యాయస్థానానికి అధ్యక్షురాలిగా వ్యవహరించారు. యుద్ధ సమయంలో మహిళలపై జరిగే లైంగిక హింసను మానవత్వానికి వ్యతిరేకమైన నేరంగా, నిర్దిష్ట పరిస్థితుల్లో మారణహోమంలో భాగంగా గుర్తించే చారిత్రక న్యాయవ్యాఖ్యానాలకు ఆమె విశేషంగా తోడ్పడ్డారు. బాధితుల వేదనకు అంతర్జాతీయ న్యాయవ్యవస్థలో గుర్తింపు కల్పించడంలో కీలకపాత్ర పోషించారు.

2003లో అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు న్యాయమూర్తిగా ఎన్నికయ్యారు. 2008 నుంచి 2014 వరకు ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల ఉన్నతాయుక్తగా పనిచేశారు. మహిళలు, చిన్నారులు, శరణార్థులు, వివక్షకు గురైన వర్గాల హక్కుల కోసం నిరంతరం గళమెత్తారు. అంతర్జాతీయ న్యాయస్థానంలో మయన్మార్‌కు సంబంధించిన మారణహోమ ఆరోపణల కేసులోనూ తాత్కాలిక న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

సుదీర్ఘకాలం అంతర్జాతీయ న్యాయాన్ని బలోపేతం చేయడానికి చేసిన కృషిని గుర్తిస్తూ అక్టోబరు 9న నార్వే నోబెల్ కమిటీ ఆమెకు 2026 శాంతి పురస్కారాన్ని ప్రకటించింది. యుద్ధ నేరాలు, మానవత్వానికి వ్యతిరేకమైన నేరాలకు బాధ్యులను జవాబుదారులుగా నిలబెట్టడంలో ఆమె సేవలను ప్రత్యేకంగా ప్రశంసించింది.

నవీ పిళ్లై జీవితం నేటి తరానికి గొప్ప సందేశాన్నిస్తుంది. జన్మించిన పరిస్థితులు మన భవిష్యత్తును నిర్ణయించవు. ఎదురయ్యే అవరోధాలను అధిగమించే సంకల్పమే మన గమ్యాన్ని నిర్దేశిస్తుంది. అన్యాయాన్ని చూసి మౌనంగా ఉ ండటం కంటే, దానిని ఎదిరించే ధైర్యమే సమాజాన్ని మారుస్తుంది. అధికారం కొందరిని శక్తిమంతులను చేయవచ్చు. కానీ న్యాయం కోసం నిలబడే వ్యక్తిత్వమే ఒక మనిషిని చరిత్రలో చిరంజీవిగా నిలుపుతుంది. నవీ పిళ్లై అందుకు నిలువెత్తు నిదర్శనం!

## శరన్నవరాత్రుల ప్రత్యేక శీర్షిక - 2వ రోజు

### శ్రీ గాయత్రీ దేవి అలంకారం - విశిష్టత - నైవేద్యం



**విశిష్టత:**

సకల మంత్రాలకు మూలమైన శక్తి వేదమాత గాయత్రీ. ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ పంచము-ఖాలతో దర్శనమిస్తుంది. ఈ ఐదు ముఖాలు పంచ ప్రాణాలకు, పంచ భూతాలకు ప్రతీక.

శిరస్సు యందు బ్రహ్మ, హృదయమందు విష్ణువు, శిఖ యందు రుద్రుడు ఇలా త్రిమూర్త్యాంశగా వెలుగొందే తల్లి. ఉదయం గాయత్రీగా, మధ్యాహ్నం సావిత్రీగా, సాయంత్రం సరస్వతీగా పూజలందుకుంటుంది.

**అలంకరణ:**

చీర రంగు: నారింజ రంగు చీర.

పూలు: కనకాంబరం పూలు, తామర పూలు, కలువ పూలు ప్రీతి.

**నైవేద్యం:**

కొబ్బరి అన్నం, పులిహోర అల్లపు గారెలు, పెరుగు వడలు, ఐదు రకాల పిండి వంటలు

**ఫలితం:**

గాయత్రీ ఉపాసన వల్ల బుద్ధి తేజోవంతం అవుతుంది, నాలుగు వేదాలు పారాయణం చేసిన ఫలం వస్తుంది, ఆరోగ్యం, మంత్రసిద్ధి కలుగుతాయి.

**మంత్రం:**

గాయత్రి మంత్రం



**రచన**
**ఏ. బాల సౌజన్యకుమారి**
**తెలుగు ఆచార్యులు,**
**నంది అవార్డు గ్రహీత,**
**ఆధ్యాత్మికవేత్త,**
**ప్రవచనకర్త.**

# ప్రకృతి రైతుల సంత ప్రధమ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి

## ప్రతి వర్షపు నీటి చుక్కనీ భూమి లోనికి ఇంకించాలి

## గాలినీ, నీటినీ, భూమినీ ఆరోగ్యంగా ఉండాలి... దాట్ల సుబ్రహ్మణ్య వర్మ

**విశాఖపట్నం (జయ జయహే)**

ప్రకృతి రైతుల సంత 18 వి తేదీ న ఆంధ్ర విశ్వవిద్యాలయం మద్దిలపాలెం ఎ హబ్ వద్ద నిర్వహించే ప్రధమ వార్షికోత్సవాన్ని జయప్రదం చేయండి అని గో ఆధారిత ప్రకృతి రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ కోరారు. ఆదివారం ఉదయం ఆర్గానిక్ సంత వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనారోగ్యం కల్పించే రసాయన ఎరువులు, రసాయన క్రిమి సంహారకాలు వినియోగించకుండా ప్రకృతి ఆధారంగా పండిన పంటలె ఆరోగ్యకరమని వివరించారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి ఆధారంగా పండిన పంటలె ఆహారంగా తీసుకుంటే మంచిది అని వివరించారు. ప్రస్తుతం ఉన్న శీతోష్ణస్థితి పరిస్థితులను దృష్టిలోనికి తీసుకుని ప్రతి వర్షపు నీటి చుక్కనీ భూమి లోనికి ఇంకించాలని కోరారు. గాలినీ, నీటినీ, భూమినీ ఆరోగ్యంగా ఉంచాలని కోరారు. సమస్త జీవరాశినీ సంరక్షించే బాధ్యత మనదే అని పేర్కొన్నారు. ఎల్ నినో సూపర్ ఎల్ నినొ ల నేపథ్యంలో సమస్త జీవరాశికీ నీరు




అందుబాటులో ఉంచాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో నేటివ్ స్ప్రౌట్ ప్రతినిధి దొడ్డా మహేష్, ఫార్మ్ ఫ్రెషో ప్రతినిధి పెనుమత్స ప్రసాద రాజు, సమతుల్య జగదీష్, తృప్తి భోజనశాల నిర్వాహకులు సత్యనారాయణ, మేంగొమేన్ అప్పాజీ, గోమాత్య ప్రతినిధి బివిఆర్ రాజు, ఆర్గానిక్ రైతు త్రినాథ్, కోకో అండ్ కేన్ శేఖర్, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, సమన్వయకర్త భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా గుడివాడ గురునాథరావు జయంతి

**బుచ్చియ్యపేట, జయ జయహే**

మండలంలోని వడ్డాదిలో ఆదివారం మాజీ మంత్రి స్వర్గీయ గుడివాడ గుర్నాథరావు జయంతి వేడుకలను వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురునాథరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉత్తరాంధ్ర రాజకీయాలలో గురునాథరావుది చెరగని ముద్ర అన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా ఈ ప్రాంతానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఎంతోమంది రాజకీయాల్లోకి నాయకులుగా ఎదిగారు అన్నారు. గుర్నాథరావు స్ఫూర్తితో వారి కుమారుడు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ నాయకత్వంలో ప్రతి వైసీపీ కార్యకర్త ముందుకు వెళ్లాలి అన్నారు. మాజీ జెడ్పిటిసి దొండా రాంబాబు, మండల వైసీపీ అధ్యక్షుడు జోగా కొండబాబు, స్థానిక వైసీపీ నేతలు కే. అచ్చం నాయుడు, కోవెల జనార్ధన రావు, దొండా నారాయణ మూర్తి, అడపా శ్రీనివాస్, బి. వరలక్ష్మి, కె. రమణ, జి. శ్రీనివాస్, జి. ఆనంద్, భాషా తదితరులు పాల్గొన్నారు.

## చింతపాకలో మంచి నీటి ట్యాంకు నిర్మాణం కొరకు భూమిపూజ

**బుచ్చియ్య పేట జయ జయహే**

బుచ్చయ్యపేట మండలం చింతపాక గ్రామంలో ఆదివారం స్థానిక శాసనసభ్యులు కే ఎస్ ఎన్ ఎస్ రాజు చైతుల మీదుగా నూతనంగా మంచినీటి ట్యాంకు నిర్మాణం కొరకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు మాట్లాడుతూ జలజీవన్ మిషన్ కింద చింతపండు గ్రామంలో కొత్త మంచినీటి ట్యాంకు నిర్మించేందుకు 55 లక్షల నిధులతో కొత్త వాటర్ ట్యాంక్ నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి ఇంటికి కుళాయిలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామంలో మంచినీటి సమస్యను తీర్చిన శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు కు స్థానిక నాయకుడు మాజీ వైస్ ప్రెసిడెంట్ కలిమి శ్రీను గ్రామంలో పెద్దలు అందరు కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా పార్టీ ఉప అధ్యక్షులు దాసు, మాజీ జడ్పిటిసి గోకివాడ కోటేశ్వరరావు, వియ్యపు అప్పారావు, టిడిపి అధ్యక్షులు కలిమి శ్రీను, కోట్నీ లక్ష్మీ రావు, సలాది బుజ్జి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## రాంపురంలో అమ్మవారికి రెడ్డి నారాయణరావు ప్రత్యేక పూజలు

**పెందుర్తి, అక్టోబర్ 11, జయ జయహే**

విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం రాంపురం గ్రామంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా మోటార్ ఫీల్డ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి అమ్మవారి విగ్రహం వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ రెడ్డి నారాయణరావు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కుచ్చు కన్నయ్య, అన్నమరెడ్డి బంగారు నాయుడు, కచ్చాల రమణ, ఆర్. నరేష్‌తో పాటు మోటార్ ఫీల్డ్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# గ్రామకంఠాలు, జిరాయితీ భూముల హక్కుల సాధనకు ఐక్య పోరాటం

## అడవివరంలో ప్రజా రైతు సేవా సంఘం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**అడవివరం, అక్టోబర్ 11, జయ జయహే**

గ్రామకంఠాలు, జిరాయితీ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారంతో పాటు రైతులు, స్థలాల కొనుగోలుదారులు, గృహ నిర్మాణదారులు, ఖాళీ స్థలాల యజమానులకు తమ హక్కులపై అవగాహన కల్పించేందుకు అడవివరం ప్రజా రైతు సేవా సంఘం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు సిరిపురపు వరాహనరసింహం నేతృత్వంలో అడవివరంలోని వాసుదేవ కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ భూ సమస్యలు, హక్కుల సాధనకు అనుసరించాల్సిన మార్గాలపై చర్చించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సిరిపురపు వరాహనరసింహం మాట్లాడుతూ, అడవివరం గ్రామకంఠాల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో పాటు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావులను కలిసి ప్రజలకు గ్రామకంఠాలపై చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి, హక్కుల సాధనకు కృషి చేస్తున్నట్లు వివరించారు.

**పెండింగ్‌లో ఉన్న 18 కేసులను పరిష్కరించాలి**

అమర్‌నాథ్ మాట్లాడుతూ, భీమిలి ఇనాం డిప్యూటీ తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న 18 కేసులను తక్షణమే విచారించి, సంబంధిత రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. పాశర్ల ప్రసాద్ మాట్లాడుతూ, అడవివరం గ్రామంలో గ్రామకంఠాలు, జిరాయితీ భూములకు సంబంధించి నెలకొన్న సమస్యల పరిష్కారానికి గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత సమస్యలుగా కాకుండా, గ్రామ ప్రజల హక్కులకు సంబంధించిన అంశాలుగా వీటిని పరిగణించి సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి పాలూరు శ్రీను, పంచదర్ల ప్రసాద్, రైతు సంక్షేమ సంఘం నాయకుడు చుక్కల సత్యనారాయణ మాట్లాడుతూ, భూ సమస్యల పరిష్కారానికి న్యాయపరమైన పోరాటంతో పాటు ప్రజాప్రతినిధులు, సంబంధిత




అధికారుల ద్వారా కూడా ప్రయత్నాలు కొనసాగించాలని అభిప్రాయపడ్డారు. గ్రామకంఠాలు, జిరాయితీ భూములు, కొనుగోలు చేసిన స్థలాలకు సంబంధించిన హక్కులపై ప్రజలకు సరైన అవగాహన ఉండాలని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు తమ భూములకు సంబంధించిన పత్రాలను భద్రపరచుకోవడం, సమస్యల పరిష్కారం కోసం చట్టపరమైన మార్గాలను అనుసరించడం, సంబంధిత శాఖలను సంప్రదించడం వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఈ సదస్సులో చర్చించారు. ఈ కార్యక్రమంలో పాశర్ల తరుణ్ ఆదిత్య, లంక సత్తిబాబు, కంచర్ల సురేష్, కొలుసు శ్రీనివాస్, లంక రాంబాబు తదితరులు పాల్గొన్నారు. గ్రామకంఠాలు, జిరాయితీ భూముల సమస్యల పరిష్కారం కోసం ప్రజలందరూ సమష్టిగా ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



## కలవచర్ల భవానీ పీఠంలో మురళీకృష్ణ భవానీకి ఘన సన్మానం

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి :**

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం కలవచర్ల గ్రామంలోని భవానీ పీఠంలో ఘర్ వాపసీ కార్యక్రమంలో భాగంగా మురళీకృష్ణ భవానీకి ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు టౌన్ బీజేపీ సెక్రటరీ, కన్స్యూమర్ ఫోరం రైట్స్ కోశాధికారి మొక్కరాల సుదీప్ మురళీకృష్ణ భవానీని సన్మానించారు. బీజేపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తోరం జయ శ్రీనివాస్ ఆయనకు పాదాభిషేకం చేశారు. బీజేపీ నిడదవోలు మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు మన్నెం సంధ్యారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ నీలం రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు భవానీలు, గ్రామ ప్రజలు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## 20 ఏళ్ల నాటి రైల్వే వేతనంతో బోనస్ లెక్కింపా...?

### రైల్వే ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దాలి

### 2025--26 సంవత్సరానికి పీఎల్‌బీ వెంటనే ప్రకటించాలి

### ఆలిండియా రైల్వే ఓబీసీ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి డా. పెదిరెడ్ల రాజశేఖర్

**విశాఖపట్నం, అక్టోబర్ 11, జయ జయహే :**



రైల్వే ఉద్యోగులకు ప్రకటిస్తున్న ఉత్పాదకత ఆధారిత బోనస్ (పీఎల్‌బీ) లెక్కింపు విధానాన్ని తక్షణమే సవరించాలని సౌత్ కోస్ట్ రైల్వే ఓబీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జోనల్ అధ్యక్షుడు, ఆల్ ఇండియా ఓబీసీ రైల్వే ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పెదిరెడ్ల రాజశేఖర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2025--26 సంవత్సరానికి బోనస్‌ను వెంటనే ప్రకటించి, ప్రస్తుత వేతన నిర్మాణానికి అనుగుణంగా చెల్లింపులు చేయాలని కోరారు. 2006లో అమలులో ఉన్న ఆరో వేతన సంఘం నిర్ణయించిన రూ.7 వేల ప్రాథమిక వేతనాన్ని బోనస్ లెక్కింపునకు గరిష్ఠ పరిమితిగా కొనసాగించడం వల్ల ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 78 రోజుల బోనస్ ప్రకటించినప్పటికీ, 2024--25 సంవత్సరానికి ఉద్యోగుల చేతికి అందింది కేవలం రూ.17,951 మాత్రమేనని పేర్కొన్నారు. 2016లో ఏడో వేతన సంఘం అమల్లోకి వచ్చి పదేళ్లు పూర్తవుతున్నా, లెవల్-1 ఉద్యోగుల ప్రారంభ ప్రాథమిక వేతనం రూ.18 వేలను సైతం బోనస్ లెక్కింపునకు ప్రాతిపదికగా తీసుకోకపోవడం అన్యాయమన్నారు. ఎనిమిదో వేతన సంఘం నేపథ్యంలోనైనా ఈ విధానాన్ని పునఃపరిశీలించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే 2025--26 పీఎల్‌బీని ప్రకటించడంతోపాటు, లెక్కింపు పరిమితిని కనీసం రూ.18 వేలకు పెంచాలని, భవిష్యత్తులో ప్రతి వేతన సంఘం అమలుతో బోనస్ పరిమితిని కూడా సవరించే విధానం తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైల్వే ఉద్యోగుల నిరంతర శ్రమ, సేవలు, ఉత్పాదకతను గుర్తించి వారికి న్యాయమైన ప్రతిఫలం అందించాలని స్పష్టం చేశారు. రోజులు 78.. లెక్కింపు మాత్రం 20 ఏళ్ల నాటి వేతనంతోనా? ఈ విధానానికి స్వస్తి పలికి రైల్వే ఉద్యోగులకు న్యాయం చేయాలి అని డా. పెదిరెడ్ల రాజశేఖర్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.




## మానవ సేవే.. "మాధవసేవ!"

### అవయువ దానానికి అంగీకరించిన కె9 సభ్యుడు మాధవరావు

**జంగారెడ్డిగూడెం, జయ జయహే**

స్థానిక రూరల్ మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కుక్కల మాధవరావు సంపూర్ణ అవయువ దానం చేయడానికి తన అంగీ కారం తెలిపారని కాపు సంక్షేమ సంఘం కె 9అధ్యక్షుడు శీలం కృష్ణం రాజు తెలిపారు .మానవ సేవే మాధవ సేవ అని పెద్దలు చెప్పిన ప్రకారం ఆదివారం విజయవాడలో మ్యాంగో హోటల్ లో జరిగిన అంతర్జాతీయ అవయవ దానం కార్యక్రమం లో భాగంగా మాధవ రావుతన శరీరం లో అన్ని భాగాలూదాన మివ్వడానికి సమ్మతి స్తూ అంగీ కార పత్రాన్ని అండీజేసినట్టు మీడియా కు తెలిపారు. జంగారెడ్డిగూడెం రూరల్ మండలం వేగవరం గ్రామానికి చెందినమాధవ రావు సేవ తత్ప రత తో ముందుకు వచ్చినట్టు శీలం పేర్కొన్నారు. కేంద్ర మినిస్ట్రీఆఫ్ ఫ్యామిలీ వెల్ ఫేర్ శాఖ కు అవ్వయువ దానాన్ని ఇస్తున్నట్టు లిఖిత పూర్వకంగా తెలీ జేయగా ఆ మేరకు ఆయనకి సర్టిఫికెట్ అందజేసారని వివరించారు. ఆయన తన మరణం తరువాత పూర్తి శరీరంలో ఏ అవయవం పనిచేసినా మరొకరికి దాన్ని అమర్చ వచ్చు నని సంబందించిన అవయవ దానం చేయడం జరిగిందని కృష్ణం రాజు పేర్కొన్నారు చనిపోయిన మనిషితో పాటు మనిషి లో పనిచేసే అవయవాలు నశించకూడదనే ఉద్దేశంతో పూర్తి అవయవ దానం చేయడం జరిగిందని మాధవ రావును కె 9తరఫున పేర్కొన్నారు.

# పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించిన కొణతాల

**అనకాపల్లి జయ జయహే**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల జనసేన పార్టీ కీలక పాత్ర పోషించేలా సమిష్టిగా పనిచేయాలని కూటమ నాయకులతో సమన్వయం చేసుకుంటూ అత్యధిక స్థానాల విజయం సాధించేదిగా కార్యచరణ రూపొందించాలని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పిలుపునిచ్చారు జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గానికి ఎన్నికల నిర్వహణ కమిటీ సమన్వయకర్తలు నిర్వాహక దళ్ సభ్యులు తో ఏర్పాటు చేసిన నేపథ్యంలో అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయ కర్తలగా వ్యవహరిస్తున్న మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొనసాల రామకృష్ణ ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పి వి ఎస్ రాజు ఎలమంచిలి నియోజకవర్గం నుంచి శ్రీ వేణి మాడుగుల నియోజకవర్గ నుంచే ఎం సన్యాసినాడు అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల పార్టీ బలోపేతంగా క్షేత్రస్థాయిలో జనసేన పెంచుకోవడానికి కీలకమని ఎన్నికల సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇప్పటినుంచే ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని ప్రతి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు స్థానిక ప్రజాభిప్రాయం అభ్యర్థుల బలాబలాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన సూచించారు బలమైన అభ్యర్థుల ఎంపిక విజయానికి కీలకమని పేర్కొంటూ ప్రజల నుంచి గుర్తింపు ఆదరణ కలిగి ఉండడంతో పాటు ప్రజాసేవలో చురుకుగా పాల్గొనే నాయకులకు ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీ ఆవిర్భావం నుంచి జనసేన కోసం కష్టపడి పనిచేస్తున్న నాయకులు కార్యకర్తలకు తగిన గుర్తింపు అవకాశాలు కల్పించే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు కూటమి భాగస్వామి పార్టీల నాయకులతో సమన్వయం చేసుకుంటూ పరస్పర అవగాహనతో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు ప్రతి స్థానంలో గెలుపు లక్ష్యంగా వ్యూహాల రూపొందించి ఎన్నికల నిర్వహణ క్రమశిక్షణతో వ్యవహరించాలని అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో జనసేన పార్టీ సంస్థ గతంగా మరింత బలోపేతం కావడంతో పాటు అభ్యర్థులను గెలిపించుకోవాలని నాయకులకు కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు 100% స్ట్రైక్ రేట్ సాధించే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యత యుతంగా పనిచేయాలని సూచించారు

# శతకం పట్టు దుర్గా దేవి నవరాత్రుల ప్రారంభం



**అనకాపల్లి జయ జయహే**

ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవర పాలెం శతకం పట్టు లో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రి మహోత్సవాలు అత్యంత ఘనంగా ఆదివారం ప్రారంభమయ్యా తెల్లవారుజామున అమ్మవారికి పంచామృత అభిషేకాలు అనంతరం అలంకరణ కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించడం జరిగింది అమ్మవారి మాలాధారణ భక్తులు స్థానిక ప్రజలు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించడం జరిగింది . మొదటి రోజు అమ్మవారికి శ్రీ స్వర్ణకవచ దుర్గాదేవిగా అలంకరించడం జరిగింది . ఆలయ ప్రధాన అర్చకులు కే హరినారాయణ చంద్రశేఖర్ ఆధర్యంలో అమ్మవారికి నిత్య పూజలు అభిషేకాలు నిర్వహించడం జరుగుతున్న ది తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే పీల గోవింద సత్యనారాయణ ఆలయ నిర్వాహకులు కాంట్రాక్టులు నాయకుడు అండ్ బ్రదర్స్ ఆర్థిక సహకారంతో దేవి మాలాధారణ చేసిన భవాని భక్తులకు ఈ నవరాత్రి పది రోజులు అన్న సమారాధన చేయడం జరుగుతున్నది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆలయ శాశ్వత చైర్మన్ నిర్వాహకులు కాంద్రేగుల నాయుడు ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ బసవ కమిటీ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మరియు గౌరీ పరమేశ్వరి కమిటీ సభ్యులు గౌరి పరమేశ్వరి ప్రజా టెంట్ హౌస్ శ్రీ మరిడిమాంబ ఉత్సవ కమిటీ భక్తులు తదితరులు పాల్గొనడం జరిగింది



# గౌరీ ప్రియను సత్కరించిన ఇ. వి. వి యువ కళావాహిని

**గుంటూరు (జయ జయహే)**

ప్రముఖ తెలుగు సినీ కథానాయక గౌరీ ప్రియను సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ఇ. వి. వి యువ కళావాహిని ఘనంగా సత్కరించింది. గుంటూరు విద్యానగర్ లోని ఐటిసి హోటల్ లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఇ.వి.వి యువ కళావాహిని అధ్యక్షుడు వెచ్చా కృష్ణమూర్తి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు ఏల్చూరి వెంకటేశ్వర్లు తదితరులు గౌరీప్రియ ను పట్టు శాలువ తో సన్మానించి, జ్ఞాపిక ను అందజేసారు. ఈ సందర్భంగా సినీనటి గౌరీ ప్రియ మాట్లాడుతూ.. వెబ్ సీరీస్ ల నుంచి సినిమాల వైపు తన సినీ జీవితం మలుపు తిరిగిందన్నారు.. తెలుగుతో పాటు తమిళ సినిమాలలో కూడా మంచి పాత్రలలో నటిస్తున్నానన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన తెలుగమ్మాయిని ఆదరిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రేక్షకులకు తాను ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు ఏల్చూరి వెంకటేశ్వర్లు,ఇ.వి.వి యువ కళావాహిని అధ్యక్షుడు వెచ్చా కృష్ణమూర్తి మాట్లాడుతూ.. అనతి కాలంలోనే గౌరీ ప్రియ మంచి పేరు తెచ్చుకుందన్నారు. ఆమెకు మంచి భవిష్యత్ ఉందన్నారు. ఈ సందర్భంగా గౌరీ ప్రియ తన రాబోయే సినిమాల వివరాలను తెలిపారు. నర్సరావుపేటలో ఒక వస్త్ర దుకాణం ప్రారంభోత్సవానికి వెళుతూ ఇక్కడ కు వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో వెచ్చా మనోజ్ కుమార్, కిరణ్ పాల్గొన్నారు.

# నేడు రోలుగుంటలో జనసేన పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశ

**చోడవరం అక్టోబర్ 11 జయ జయహే**



చోడవరం నియోజకవర్గ పరిధిలోగల రోలుగుంట లో సోమవారం అనగా జనసేన పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడంతో పాటు,మండల పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు చోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి పీవీఎస్ఎన్ రాజు ఆదివారం తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు హాజరుకానున్నారని ఆయన వెల్లడించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం, మండల స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజలకు పార్టీ మరింత చేరువయ్యేలా కార్యాచరణ రూపొందించడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోలుగుంట మండలానికి చెందిన జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, పార్టీ శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజు పిలుపునిచ్చారు.



# ప్రారంభమైన దసరా ఉత్సవాలు

**మాడుగుల అక్టోబరు 11 జయ జయహే**

మాడుగులలో విజయదశమి ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభమయ్యాయి. మాడుగుల బస్టాండ్ ఆవరణలో గల శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ఉదయం 9 గంటలకు ఉత్సవాలను ప్రారంభించారు. ఆ సమయంలో ఆలయ గౌరవ అధ్యక్షులు య శ్రీనివాసరావు దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ద్వారా ఉత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నున్న శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో అర్చక బృందం అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమ పూజలు అష్టోత్తర పూజలు నిర్వహించారు. 20వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తారు.ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ ఉత్సవాలు సందర్భంగా ప్రతిరోజు సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే జిసిసి వద్ద గల శ్రీ దుర్గాలమూరు ఆలయంలో కూడా శరన్నవరాత్రులు ఉత్సవాలు ప్రారంభించారు. నవర వీధిలో గల శ్రీ దుర్గా పోలిపల్లి అమ్మ అమ్మవారి ఆలయంలో కూడా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. వీటితోపాటు ఏం కోడూరు కేజే పురం తదితర ప్రాంతాల్లో కూడా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ఎస్వీ కొండలరావు, ఏ ఎన్ వి ప్రసాద్, డి సూర్యారావు, నరసింహమూర్తి, వెంకటరాజు,త్రినాధ్,సోమేష్, సివిల్, ఆర్టీసీ మోటార్ వర్కర్స్, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



# కాళికా దేవి విగ్రహం ఆవిష్కరణ

**మాడుగుల, అక్టోబర్ 11,జయ,జయ హే**

మాడుగుల దుర్గా దేవి ఆలయ ముఖ మండపం పై నిర్మించిన శ్రీ కాళికాదేవి విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు. మాడుగుల శ్రీ మొదమాంబ కాలనీకి చెందిన జి మణిస్వామి,మనిమాల,ఎం మణికంఠ, నాగమణి దంపతుల సహకారంతో 80 వేల రూపాయలతో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ఆదివారం ఆలయ అర్చకులు శ్రీనివాసచార్యులు ప్రత్యేక పూజలు చేయడం ద్వారా మణి స్వామి కుటుంబ సభ్యులు ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. వీరిని ఆలయ కమిటీ వారు అభినందించారు.



# జర్నలిస్టు రామకృష్ణకు జక్కంపూడి రాజా, వేణుగోపాలకృష్ణ పరామర్శ

**రాజమహేంద్రవరం: జయ జయహే : అక్టోబర్ 11**

అనారోగ్యంతో బాధపడుతున్న కేటీవీ జర్నలిస్టు కే. రామకృష్ణ (ఆర్కే)ను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, పార్టీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆదివారం పరామర్శించారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం ధవళేశ్వరం పరిధిలోని ఎర్రగొండలో ఉన్న ఆర్కే స్వగృహానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఇటీవల గుండె సంబంధిత సమస్యతో స్టెంట్ వేయించుకున్న ఆర్కే త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సాధనల శివ, తలారి ప్రసాద్, గోలి దేవకుమార్, చోళ్లంగి సత్యగిరి, షట్టర్ బాషా, గున్న సత్తిబాబు, బొడ్డేటి శివాజీ, మస్తాన్ బేగ్, ముత్యాల పోసికుమార్, గునిపే అశోక్, పందెల్లా భాను, సత్యం రమణ, శ్రీరంగం బాలరాజు, ఇందెల మెహర్ తదితరులు పాల్గొన్నారు.



# కాలినడకన విజయవాడ బయలుదేరిన కరక భవానీలు

**బుచ్చయ్యపేట జయ జయహే**

బుచ్చియ్య పేట మండలం కరక గ్రామంలో ఆదివారం కాలినడకన విజయవాడ దుర్గమ్మ వారిని దర్శించుకునేందుకు 20 మంది భావానీ మలాదరణధరించి బయలుదేరారు. ఈ సందర్భంగా గరికి సంజీవ భావనీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కరక గ్రామం నుండి కాలినడక మార్గాన విజయవాడ వెళ్లి దుర్గమ్మ వారిని దర్శించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సలాది రాజు, గారికి అప్పారావు, వారాధి శివ, కొమ్మనాపల్లి నారాయణరావు, రౌతు నర్సింగరావు, యన్నంశెట్టి రాము, ఆదాడ స్వామి, గరికి సత్యరావు , వజ్రపు సత్యారావు, గారికి ఉపేంద్ర పలువురు భవానీ లు పాల్గొన్నారు.

# చోడవరంలో ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవములు

## బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

**చోడవరం : అక్టోబర్ 11, జయ జయహే**



చోడవరం పాత బస్టాండ్ ఆవరణలో వేంచేసియున్న శ్రీ కనకదుర్గ దేవి దేవాలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలను ఆదివారం వేకువ జాము నుండి ప్రారంభమయ్యాయి. మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 20 వరకు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పి. శివకుమార్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు హోమాలు నిర్వహించారు. తొలి రోజ ఆదివారం అమ్మవారు బాలా త్రిపుర సుందరీ దేవి గా సహస్ర పసుపుకొమ్ముల అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణ పురోహితులు, అర్చకులు, ఆలయ కమిటీ శ్రేయోభిలాషులు సహాయ సహకారములతో శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ 10 రోజులు అమ్మవార్ని విశేష అలంకరణలు, కుంకుమార్చనలు, ఫల, పుష్ప అర్చనలు, నవదుర్గా హోమములు, శ్రీలక్ష్మి సరస్వతి, గాయిత్రి పూజలు, ప్రతి రోజు ఉదయం 5గం॥ల నుండి మధ్యాహ్నం 12 గం॥ల వరకు కుంకుమార్చనలు, వాహనపూజలు, మాలాధారణలు, మధ్యాహ్నం 12గం॥ల నుండి మహా నివేదన, నీరాజన మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహిస్తున్నామన్నారు. సాయంత్రం 4గం॥ల నుండి 6గం॥ల వరకు మహిళామండలి భక్తులచే శ్రీ లలిత, శ్రీ దుర్గాదేవి, విష్ణు సహస్రనామ పారాయణలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. మండలంలోని దామునాపల్లి, మైచర్లపాలెం, లక్ష్మీపురం, తదితర గ్రామాల్లో దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాలను దీక్షాపరులైన భవాని భక్తులచే అంగరంగ వైభవంగా ప్రారంభం చేశారు. భక్తులు విచ్చేసి, అష్టఐశ్వర్య ఆరోగ్య ప్రదాయిని శ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రి మహోత్సవముల్లో పాల్గొని, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే పర్వదినాలను,... మహిళలకు మంగళకరమైన, శుభదాయకమైన, ముత్తైదువులందరు 10 రోజులు సంతోషంగా సందడిగా జరుపుకోవాలని, అమ్మవారిని దర్శించి తరించవలసిందిగా అర్చకులు, పురోహితులు, గురుభవానిలు కోరారు.



# అమ్మవారి సన్నిధిలో జక్కంపూడి రాజా

**రాజమహేంద్రవరం: జయ జయహే అక్టోబర్ 11:**

నగరంలో ఆదివారం ప్రారంభమైన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో వైఎస్సార్‌సిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఇన్నిసుపేట కనకదుర్గాదేవి ఆలయంతో పాటు రైల్వే స్టేషన్ సమీపంలోని ఐదుపండ్ల మార్కెట్ వద్ద నిర్వహించిన ఉత్సవాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, మాజీ డీసీసీబీ అధ్యక్షుడు ఆకుల వీర్రాజు, మాజీ కార్పొరేటర్ బట్లంకి ప్రకాష్ పాల్గొన్నారు. ఆలయనిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు రాజాను సత్కరించి జ్ఞాపిక అందజేశారు.

# ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 11, జయ జయహే**

శ్రీకాళహస్తి దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ మొక్కులో భాగంగా అమ్మవారికి ముక్కుపుడకను కానుకగా సమర్పించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి దుర్గగుడి ఈవో, ఆలయ చైర్మన్, పాలకమండలి సభ్యులు, దేవస్థాన అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.భక్తులకు అందుతున్న సౌకర్యాలపై ఆరాఅమ్మవారి దర్శనం అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆలయ క్యూలైన్లలో ఉన్న భక్తులతో నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న సౌకర్యాలు, దర్శన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకుని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి, నిర్వాహకులు, వైద్య సిబ్బందితో మాట్లాడారు. భక్తులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను తెలుసుకుని, అవసరమైన వైద్య సహాయం



అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు.రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించాఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నుంచి విచ్చేసి కనకదుర్గమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం తనకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం ఈవో వెంకటేశు లు,బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ కుమార్, ఆలయ చైర్మన్ కొట్టే సాయి, పాలకమండలి సభ్యులు, దేవస్థాన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నూకాంబిక అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభించిన కొణతాల

**అనకాపల్లి జయ జయహే**

స్థానిక గవరపాలెం వేంచేసి ఉన్న ముగ్గురమ్మల మూలపుటమ్మ ఉత్తర ఆంధ్ర ఇల వేల్పు అయిన శ్రీ శ్రీ శ్రీ నూకంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా ఘనంగా ప్రారంభమయ్యే స్థానిక శాసనసభ్యులు కొనతాల రామకృష్ణ అమ్మవారిని దర్శించుకుని ఈ ఉత్సవాలను ప్రారంభించడం జరిగింది ఈయనకు ఆలయ పాలకవర్గ సభ్యులు అర్చకులు ఘనంగా పూర్ణ కలశంతో వేద మంత్రోచ్చరణల మధ్య సన్నాయి మేళంతో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది  అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని ఆలయ మండపంలో వేదమంత్రోచరణల మధ్య గణపతి పూజ పుణ్యాహవాచనం దీక్ష సంకల్పం కలసస్థాపన అగ్ని ప్రతిష్ట హోమాధి కార్యక్రమాలలో ఆయన పాల్గొనడం జరిగింది శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీల నాగ శ్రీను గొల్ల బాబు ఆలయ సహాయ కమిషనర్ శ్రీధర్ ఆలయ ధర్మకర్తలు అధిక సంఖ్యలో భవాని మాల ధారణ భక్తులు స్థానిక ప్రజలు తదితరులు ఈ పూజ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది



# నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ

**అనకాపల్లి జయ జయహే**

దసరా శరన్నవరాత్రులు ప్రారంభం సందర్భంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మరియు వారి సతీమణి మూడవ అదనపు సివిల్ జడ్జి కం 13వ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ నికిత సంగర్ అనకాపల్లి నూకాంబిక అమ్మవారి నీ దర్శించుకోవడం జరిగింది వీరికే ఆలయ పాలకవర్గ సభ్యులు ఘనంగా వేద పండితులు వేదమంత్రోచ్చరణల మధ్య పూర్ణ కలశం తో సన్నాయి మేళంతో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది అనంతరం ఎస్పీ దంపతులు అమ్మవారి మూడు విరాటం దర్శించుకుని ఆలయ అర్చకుల వేదమంత్రోత్సవాల నడుమ విశేష పూజలు నిర్వహించడం జరిగింది . ఈ పూజా కార్యక్రమం అనంతరం పండితులు వారికి వేద ఆశీర్వచనం చేయడం జరిగింది . ఆలయ పాలకవర్గ సభ్యులు శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్ ఆలయ చైర్మన్ పేల గొల్ల బాబు పాలకమండ సభ్యులు ట్రాఫిక్ సిఐ వెంకట నారాయణ టౌన్ సిఐ ప్రేమ్ కుమార్ తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# స్థానిక సమరానికి కాంగ్రెస్ సన్నద్ధం

**అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధం: డీసీసీ అధ్యక్షుడు బాలగురవం బాబు**

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 11, జయ జయహే**

శ్రీకాళహస్తి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉందని తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షుడు బాలగురవం బాబు స్పష్టం చేశారు. ఎన్నికలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసే లక్ష్యంతో ఆయన ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బాలగురవం బాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి మరింత బలంగా వెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలకు తెలియజేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలిచే పార్టీ అని, పేదలు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని ప్రజలకు వివరించి ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ప్రజల ఆదరణ కాంగ్రెస్‌కే తలపా దామోదరం రెడ్డి కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తారని తలపా దామోదరం రెడ్డి అన్నారు. దేశ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతాయని పేర్కొన్నారు. నేడు ప్రతి వ్యవస్థలో నిర్బంధ వైఖరి కొనసాగుతోందని విమర్శించారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో  పీసీసీ ఉపాధ్యక్షుడు మాంగాటి గోపాల్‌రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, కర్ణాటక రాష్ట్ర ఓబీసీ పరిశీలకుడు మురళి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు జ్యోతిశ్వర్ నాయక్, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త నరసయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం, జిల్లా కలెక్టరేట్ రిప్రజెంటేటివ్ చైర్మన్ చిరంజీవి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, మణి, జిల్లా కార్యదర్శి ఇళయరాజా, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రావణన్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆంటోనీతో పాటు నాగరాజు, మహేష్, అరుణ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.






# బాలికల విద్యతోనే సమాజ అభివృద్ధి

**చిందేపల్లి గిరిజన కాలనీలో ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం**

**ఏర్పేడు, అక్టోబర్ 11, జయ జయహే**

ఏర్పేడు మండలంలోని చిందేపల్లి గిరిజన కాలనీలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, క్రై సంస్థ సహకారంతో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల విద్య, రక్షణ, హక్కులు, బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ శిరీష మాట్లాడుతూ బాలికలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తూ తమ ప్రతిభను చాటుకుంటున్నారని తెలిపారు. బాలికలు విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో కొందరు తల్లిదండ్రులు బాలికలకు చిన్న వయసులోనే వివాహాలు జరిపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్యవివాహాల వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు దెబ్బతింటాయని, మాతా శిశు మరణాల ప్రమాదం కూడా పెరిగే అవకాశం ఉందని వివరించారు. ప్రతి బాలిక చదువుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.ప్రగతి సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ బాల్యవివాహాల నిషేధ చట్టం--2006, బాల కార్మికుల నిషేధం మరియు నియంత్రణ చట్టం--1986, లైంగిక నేరాల నుంచి బాలల రక్షణ చట్టం--2012 (పోక్సో) వంటి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడటం చట్టరీత్యా నేరమని తెలిపారు. బాల్యవివాహాలు బాలికల విద్య, ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. బాల్యవివాహం ఒక కుటుంబానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదని, అది సమాజం ఎదుర్కొంటున్న సామాజిక సమస్య అని అన్నారు. ప్రతి గ్రామంలో తల్లిదండ్రులు, గ్రామస్తులు బాలబాలికల విద్యకు ప్రాధాన్యతనిస్తూ, వారి చదువు మధ్యలో ఆగిపోకుండా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.అనంతరం బాలికల విద్య, సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, బాల్యవివాహాలను అరికట్టాలని నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. బాలికల చదువును ప్రోత్సహిస్తామని, బాల్యవివాహాలను వ్యతిరేకిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి బాలికల హక్కులు, రక్షణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ కో-కన్వీనర్లు రామచంద్ర, వెంకటేష్, అంగన్‌వాడీ టీచర్ వెంకటమ్మ, ఆశా వర్కర్ సుజాత, ఈవో సభ్యులు, సీపీవోఎస్ సభ్యులు, కిషోర బాలికలు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు, ప్రగతి సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్న జక్కంపూడి గణేష్

**శ్రీకాళహస్తి జయ జయహే**

శ్రీకాళహస్తి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ పాలకమండలి సభ్యులు బుల్లెట్ జయశ్యం రాయల్, మున్నా రాయల్ దక్షిణ గోపురం వద్ద జక్కంపూడి గణేష్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయనతో ప్రత్యేక రాహు కేతు పూజలు నిర్వహింపజేసి, స్వామివారి దర్శనం చేయించారు. తదుపరి వేద పండితులచే ఆశీర్వచనం ఇప్పించి, తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దినేష్, సోహైల్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి జనసేనలోకి 200 మంది చేరిక

**ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు**






**విశాఖపట్నం, అక్టోబర్ 11, జయ జయహే**

విశాఖ దక్షిణ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీకి చెందిన సుమారు 200 మంది నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. 34వ వార్డు సీనియర్ నాయకుడు జెర్రిపోతుల ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. చంగల్రావుపేట బజార్, బుక్కా వీధి, కొత్త అగ్రహారం ప్రాంతాలకు చెందిన నూతన సభ్యులకు ఎమ్మెల్యే జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీలో వివిధ హోదాల్లో పనిచేసిన శంఖబత్తుల సన్యాసిరావు, సరిపిల్లి అరుణ, వల్లి శ్రీనివాసరావు, శ్రీరాం నరసింగరావు, శ్రీరాం శేఖర్, కంబాల జగదీష్ తదితరులు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు, ప్రజాసేవ పట్ల నిబద్ధతకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

For a pure tomorrow.. జయహే

# మూడు నెలల తర్వాత సమాధి తవ్వకం.. మరణం వెనుక మిస్టరీ!

(ప్రతాప్)

**మూడు నెలల క్రితం మరణించిన వృద్ధుడు.. అంత్యక్రియలతో ముగిసిపోయిందనుకున్న కథ.. కానీ ఓ స్నేహితుడికి కలిగిన అనుమానం ఆ మరణాన్ని మళ్లీ దర్యాప్తు పరిధిలోకి తీసుకొచ్చింది. చివరకు న్యాయస్థానం ఆదేశాలతో సమాధిని తవ్వి మృతదేహాన్ని వెలికితీయాల్సి వచ్చింది. అసలు ఆ వృద్ధుడు సహజంగానే మరణించారా? ఆస్తి వివాదం ఆయన ప్రాణాలను బలిగొందా? కన్నకూతురిపైనే హత్యానుమానాలు ఎందుకు వ్యక్తమయ్యాయి? కర్ణాటకలోని మంగళూరులో వెలుగుచూసిన ఈ ఘటన తీవ్ర చర్చనీయాంశమైంది.**






మంగళూరులోని కొట్టార ఫస్ట్‌క్రాస్ ప్రాంతానికి చెందిన ఆల్బర్ట్ రెగో (86) జూలై 19న మరణించారు. ఆయన మృతదేహాన్ని దెరెబైల్ చర్చి శ్మశానవాటికలో ఖననం చేశారు. తొలుత సాధారణ మరణంగానే భావించిన ఈ ఘటనపై కొద్దిరోజులకు అనుమానాలు మొదలయ్యాయి. ముఖ్యంగా ఆయన సన్నిహిత మిత్రుడు హెరాల్డ్ పెరీరా వ్యక్తం చేసిన సందేహాలు కేసును కీలక మలుపు తిప్పాయి.

ఆల్బర్ట్‌కు గణనీయమైన ఆస్తులు ఉన్నాయని, వాటిని తన పేరుకు మార్చాలని కుమార్తె మాయా రెగో చాలాకాలంగా ఒత్తిడి తెచ్చినట్లు పెరీరా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆస్తి విషయంలో తండ్రిని మానసికంగా, శారీరకంగా వేధించారని ఆరోపించారు. తన ప్రాణాలకు ముప్పు ఉందని ఆల్బర్ట్ గతంలో తనతో చెప్పుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

అయితే మరణం తర్వాత జరిగిన పరిణామాలు అనుమానాలను మరింత పెంచాయి. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి అకస్మాత్తుగా ఎలా మరణించారు? మృతదేహాన్ని చూసేందుకు స్నేహితుడిని ఎందుకు అనుమతించలేదు? ఇతర కుటుంబ సభ్యులకు, స్థానికులకు తగిన సమాచారం ఇవ్వకుండా అంత్యక్రియలను త్వరగా ఎందుకు ముగించారు? మృతదేహానికి అప్పుడే పోస్టుమార్టం ఎందుకు నిర్వహించలేదు? ఈ ప్రశ్నలను పెరీరా పోలీసుల ముందుంచారు.

సెప్టెంబర్ 5న ఉర్వా పోలీసులు భారతీయ న్యాయ సంహితలోని హత్యకు సంబంధించిన సెక్షన్ 103(1) కింద కేసు నమోదు చేశారు. కుమార్తె మాయాతోపాటు మరికొందరిపై వచ్చిన ఆరోపణలను దర్యాప్తు పరిధిలోకి తీసుకున్నారు.

న్యాయస్థానం అనుమతితో అక్టోబర్ 9న మంగళూరు తహసీల్దార్ పర్యవేక్షణలో దెరెబైల్ చర్చి శ్మశానవాటికలో సమాధిని తవ్వి ఆల్బర్ట్ మృతదేహాన్ని వెలికితీశారు. ఫోరెన్సిక్ నిపుణులు పరీక్షల కోసం నమూనాలను సేకరించారు. మరణానికి గల కారణాన్ని నిర్ధారించేందుకు పోస్టుమార్టం, శాస్త్రీయ పరీక్షల నివేదికలు కీలకం కానున్నాయి.

మంగళూరు పోలీసు కమిషనర్ సుధీర్‌కుమార్ రెడ్డి ఈ వ్యవహారంపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. అయితే ఫిర్యాదులో పేర్కొన్న ఆరోపణలు ఇంకా నిర్ధారణ కాలేదు. మరణం సహజమైనదా, మరేదైనా కారణం ఉందా అన్నది శాస్త్రీయ ఆధారాలతోనే తేలాల్సి ఉంది.

దాదాపు మూడు నెలలుగా సమాధిలో నిక్షిప్తమైన మృతదేహం ఇప్పుడు ఒక కీలక ప్రశ్నకు సమాధానం చెప్పాల్సి ఉంది. ఆల్బర్ట్ మరణం వెనుక నిజంగా నేరం దాగి ఉందా? లేక అనుమానాలే ఈ కేసుకు కారణమయ్యాయా? ఆ రహస్యాన్ని ఛేదించేది ఇక ఫోరెన్సిక్ నివేదికే!

(మీడియా వార్తల ఆధారంగా)



## విదేశాల్లో ఉన్నా.. గిరిజనుడి గాయంపై స్పందన!

### కేజీహెచ్‌లో మెరుగైన వైద్యం కోసం అరకు ఎంపీ తనూజారాణి తక్షణ చొరవ

**ముంచంగిపుట్టు, జయ జయహే :**

విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ.. తన ప్రాంత ప్రజల కష్టాన్ని తెలుసుకుని వెంటనే స్పందించారు అరకు ఎంపీ డా. గుమ్మ తనూజారాణి. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విశాఖపట్నంలోని కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న గిరిజన నాయకుడికి మెరుగైన వైద్యం అందించేందుకు ఆమె చూపిన చొరవ బాధిత కుటుంబానికి కొండంత భరోసానిచ్చింది. ముంచంగిపుట్టు మండలం జర్రేల పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ నాయకం భాగ్యవతి భర్త, వైసీపీ సీనియర్ నాయకుడు నాయకం సురేష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఆయన కుడి చేయి, కుడి కాలు విరగడంతో విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్)లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ డా. గుమ్మ తనూజారాణి, ఐక్యరాజ్యసమితి సమావేశాల నిమిత్తం విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ ఆలస్యం చేయకుండా స్పందించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్‌తో ఫోన్‌లో మాట్లాడి బాధితుడికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అంతేకాకుండా, తన వ్యక్తిగత కార్యదర్శి కాతారి ప్రశాంత్‌ను ఆసుపత్రికి వెళ్లి చికిత్స వివరాలను తెలుసుకుంటూ, వైద్య సేవలను దగ్గరుండి పర్యవేక్షించాలని ఆదేశించారు. దీంతో ఆయన ఆదివారం కేజీహెచ్ కు వెళ్లి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారి యోగక్షేమాలను, బాధితుడి కి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. దూరంగా ఉన్నా.. ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించి స్పందించడం ద్వారా ఎంపీ తన బాధ్యతను చాటుకున్నారని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ సమయంలో అండగా నిలిచిన ఎంపీ డా. గుమ్మ తనూజారాణికి, వైసీపీ యువనేత చెట్టి వినయ్‌కు బాధిత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కష్టం ఎక్కడున్నా.. స్పందించే నాయకత్వమే నిజమైన భరోసా అనేలా ఈ ఘటన నిలుస్తోంది.




## వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

### ప్రధాన ఆలయంతో పాటు అనుబంధ ఆలయాల్లో అమ్మవార్లకు విశేష అలంకరణలు

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 11, జయ జయహే**

శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలను పురస్కరించుకుని ప్రధాన ఆలయంలోని శ్రీ జ్ఞానప్రసూనాంబికా అమ్మవారితో పాటు దేవస్థానం పరిధిలోని అనుబంధ ఆలయాల్లో కొలువై ఉన్న అమ్మవార్లకు వివిధ రూపాల్లో విశేష అలంకరణలు నిర్వహిస్తున్నారు. నవరాత్రుల సందర్భంగా శ్రీ జ్ఞానప్రసూనాంబికా అమ్మవారికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహిస్తూ, వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శనభాగ్యం కల్పిస్తున్నారు. అదేవిధంగా అనుబంధ ఆలయాల్లోని అమ్మవార్లకు కూడా ఆలయ సంప్రదాయాల ప్రకారం విశేష అలంకరణలు చేపడుతున్నారు.

**అమ్మవారి దర్శనానికి పోటెత్తుతున్న భక్తులు**

అమ్మవారి దివ్య మంగళ స్వరూపాలను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరిగేలా ఆలయ అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఆలయ ఇన్‌స్పెక్టర్ హరి యాదవ్, ఉభయదాతలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సిద్ధం కావాలి

### కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన సత్యవేడు నియోజకవర్గ అధ్యక్షుడు నూకతోటి రాజేష్

**బుచ్చినాయుడు కండ్రిగ, అక్టోబర్ 11, జయ జయహే**



బుచ్చినాయుడుకండ్రిగ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని సత్యవేడు నియోజకవర్గ పార్టీ అధ్యక్షుడు నూకతోటి రాజేష్ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. బుచ్చినాయుడుకండ్రిగ మండలంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కీలకమని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ప్రజలతో నిరంతరం మమేకమవుతూ, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి ప్రజల్లో పార్టీ పట్ల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, సమష్టి కృషితోనే పార్టీని మరింత బలోపేతం చేయగలమని స్పష్టం చేశారు.

**కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం**

మండల అధ్యక్షుడు కొణతనేని మణి నాయుడు మాట్లాడుతూ, పార్టీ కోసం కష్టపడే కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన రూ.5 లక్షల బీమా అంశాన్ని వివరించారు. కార్యకర్తలకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించుకుని, వాటి ప్రయోజనాలను తెలుసుకోవాలని సూచించారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తించి, వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు.

**కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ**

సమావేశంలో భాగంగా పార్టీ కార్యకర్తలకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. పార్టీ గుర్తింపు, కార్యకర్తల భాగస్వామ్యం, గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, నాయకులు--కార్యకర్తల మధ్య సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వేలూరు రాకేష్ జేసెయస్ కన్వీనర్ సత్యవేడు నియోజకవర్గం,రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులతో పాటు వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## టెక్కలి నుంచి పాతపట్నం రోడ్డు వెడల్పుకై రాష్ట్ర మంత్రికి వినతి

### ఈ రహదారిలో భారీ వాహనాల రాకపోకలు ఇబ్బందే

**టెక్కలి అక్టోబర్ 11 జయ జయహే**



శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం తెంబూరు మీదుగా పాతపట్నం వెళ్లే రోడ్డు మార్గంలో దీర్ఘకాలికంగా అన్ని వాహనాల రవాణా ప్రయాణాలు చేయడం చాలా సమస్యగా ఉందని దీన్ని తక్షణమే రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు కృషితో డబల్ రోడ్డు గా నిర్మాణానికి ప్రతిపాదనలు చేసి రోడ్డు వెడల్పు చేయాలని కోరుతూ ఈ మేరకు రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చన్న కు రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి అన్నేపు ఉమామహేశ్వరరావు వినతి పత్రం అందజేశారు. ఈ రహదారిలో దీర్ఘకాలికంగా భారీ వాహనాలతో పాటు సాధారణ ప్రయాణాలు చాలా సమస్యగా ఉందని టెక్కలి నుంచి తెంబూరు మీదుగా పాతపట్నం వెళ్లే ఈ రోడ్డును డబుల్ రోడ్డు నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చం నాయుడు సానుకూలంగా స్పందించి రోడ్డు నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోనున్నట్లు హామీ ఇచ్చారని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**దేవరాపల్లి, అక్టోబర్ 11, జయ జయహే**

సబ్బవరం పంచాయతీ పెదనాయుడుపాలెం గ్రామానికి చెందిన పోతల సంతోష్ కి సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 40 వేలు చెక్కును అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ చేతుల మీదుగా ఆదివారం ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య బాధితులను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ సీఎం రమేష్ కు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తికి, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావుకు, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రు నాయుడు కు దేవరాపల్లి మండల తెలుగు యువత అధ్యక్షుడు చిటిమిరెడ్డి నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## గరిసింగిలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**దేవరాపల్లి, అక్టోబర్ 11, జయ జయహే**



గరిసింగి గ్రామ పంచాయితీలో శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ఆదేశాలతో తాటిపూడి, రేగులబంధ, చినగంగవరం, గరసింగి గ్రామాలలో 40 లక్షలు నిధులతో సిసి రోడ్లు పనులు చేపట్టడం కోసం శంకుస్థాపన చేశారు. నిధులు మంజూరుకు సహకరించిన మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు , మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, ప్రాజెక్ట్ చైర్మన్ పోతల పాత్రు నాయుడుకు మాజీ మండల పార్టీ కార్యదర్శి శరఖాన సూర్యనారాయణతో పాటు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కొట్టాడ అప్పలనాయుడు, గంధం రామ శంకర్రావు, కోఆపరేటివ్ డైరెక్టర్ గొంతెన నరసింహనాయుడు, మాజీ పాల ప్రెసిడెంట్ గొంతెన అప్పలనాయుడు, మజ్జి అప్పారావు, జర్నీ గంగన్న దొర , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com